జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 267 విశాఖపట్నం | ఆదివారం 13 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

# కేంద్ర కేబినెట్‌లో మార్పులు!

## మినిస్టర్ల పనితీరుపై రివ్యూ
## మోడీతో అమిత్ షా, నడ్డా భేటీ
## కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు




న్యూఢిల్లీ,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ జేపీ నడ్డాతో సమావేశం అయ్యారు. పలువురు కేంద్ర మంత్రులతో కూడా ప్రధాని వరుసగా మీటింగ్?లు నిర్వహించారు. దీంతో కేంద్ర కేబినెట్‌లో త్వరలోనే మార్పులు చేర్పులు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే కరోనా సెకండ్ వేవ్ కట్టడిలో కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు రావడం.. వచ్చే ఏడాది మొదట్లోనే ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరగనుండటంతో.. పార్టీ, మంత్రుల పనితీరుపై రివ్యూ కోసమేటప్రధానిమోడీ, షా, నడ్డా కలిసి వరుస మీటింగ్‌లు నిర్వహించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆయా రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి, బీజేపీ ప్రభుత్వాల పనితీరుపైనా రివ్యూ జరిగినట్లు తెలిపాయి. పార్టీ జనరల్ సెక్రటరీలతో ప్రత్యేకంగా సమావేశమైన నడ్డా.. ఇటీవలి ఎన్నికల్లో పార్టీ పనితీరు, కరోనా రిలీఫ్?కార్యక్రమాల్లో బీజేపీ క్యాడర్ చేసిన సేవలపై కూడా రివ్యూ చేశారు. వచ్చే ఏడాది పంజాబ్, యూపీ, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో పంజాబ్ తప్ప మిగతా 4 రాష్ట్రాల్లో బీజేపీనే అధికారంలో ఉంది. ఈ క్రమంలో 5 రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికలకు పార్టీ ఇప్పటినుంచే సిద్ధమవుతోంది. దిద్దుబాటు చర్యల్లో భాగంగా వ్యాక్సినేషన్ ను పూర్తిగా కేంద్రం పరిధిలోకే తీసుకుంటున్నట్లు ఇటీవల ప్రధాని ప్రకటించారు. త్వరలో ఓ కీలక సోషల్ సెక్యూరిటీ స్కీంను కూడా ప్రారంభించే అవకాశం ఉంది.

**సమావేశం కు హాజరైంది వీరే..**

ప్రధాని నివాసంలో మూడు విడతలుగా కేంద్ర మంత్రులతో రివ్యూ మీటింగ్స్ జరిగాయని పార్టీ వర్గాలు చెప్పాయి. సుదీర్ఘంగా జరిగిన ఒక్కో మీటింగ్ లో కొందరు మంత్రులు ప్రజెంటేషన్లు కూడా ఇచ్చారు. అగ్రికల్చర్, రూరల్, అర్బన్ డెవలప్ మెంట్, పశు సంవర్ధక, మత్స్య, గిరిజన వ్యవహారాలు, కల్చర్, స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్, సివిల్ ఏవియేషన్, రైల్వేస్, ఫుడ్ అండ్ కన్జ్యూమర్ అఫైర్స్, జల శక్తి, పెట్రోలియం, స్టీల్, ఎన్విరాన్ మెంట్ శాఖల మంత్రులు, డిప్యూటీ మినిస్టర్లు ఈ మీటింగ్ లకు హాజరయ్యారని పార్టీ నేతలు వెల్లడించారు. కీలకమైన మినిస్ట్రీల పనితీరు, కరోనా సెకండ్ వేవ్ కట్టడిలో కేంద్ర మంత్రుల పని తీరుపైనే ప్రధానంగా టాప్ త్రీ లీడర్లు ఫోకస్ పెట్టినట్లు తెలిసింది.

# కరోనా మెడిసిన్స్, పరికరాలపై
# పన్నులు తగ్గింపు



హైదరాబాద్,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో 44వ జీఎస్టీ మండలి సమావేశం శనివారం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రం తరపున ఆర్థిక మంత్రి హరీశ్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ నీతూప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొవిడ్ అత్యవసర వస్తువులు, బ్లాక్ ఫంగస్ మందులపై పన్ను రేట్ల తగ్గింపు, ఆక్సిజన్, ఆక్సీమీటర్లు, శానిటైజర్లు, వెంటిలేటర్లతో సహా పలు ఇతర వస్తువులపై జీఎస్టీ రాయితీ ఇచ్చే అంశాలను గుర్తించి చర్చించారు.సమావేశం ముగిసిన అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడారు.జీఎస్టీ మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు.
కరోనా మెడిసిన్స్, పరికరాలపై (మిగతా 2లో..)

## కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ నేతల దుష్ప్రచారం



విశాఖపట్నం: విశాఖ అభివృద్ధిని చూసి టీడీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని వైఎస్ఆర్‌సీపీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ దుయ్యబట్టారు. విశాఖలో ప్రభుత్వ భూములను కబ్జా చేసింది టీడీపీ నేతలే అని ఆరోపించారు. కబ్జా చేసిన భూములను వెనక్కి తీసుకుంటే విమర్శలు చేస్తారా? అంటూ ఆయన ప్రశ్నించారు. దమ్ము, ధైర్యం ఉంటే కబ్జా చేయలేదని టీడీపీ నేతలు నిరూపించుకోవాలని ఆయన సవాలు విసిరారు.ఇక విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంఛార్జ్ కేకే రాజు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సీఎం వైఎస్ జగన్ నెరవేరుస్తున్నారని ప్రశంసించారు. కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ నేతల దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఘాటుగా స్పందించారు. టీడీపీ అయిదేళ్ల పాలనలో విశాఖ భూములు దోచుకున్నారని విరుచుకుపడ్డారు. భీమిలి.. గాజువాక.. పెందుర్తి.. అనకాపల్లి పరిసరాల్లో వందల ఎకరాలు అన్యాక్రాంతం చేశారని పేర్కొన్నారుటీడీపీ నగర అధ్యక్షుడు పల్లా శ్రీను అరవై ఎకరాలు కబ్జా నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసం దొంగ దీక్షలు చేసే పల్లా శ్రీను స్టీల్ ప్లాంట్ భూములు కబ్జా చేసి కార్మికులను మోసగించారని దుయ్యబట్టారు. తుంగ్లాం....కాపు జగ్గారావు పేటలో పల్లా శ్రీను భూ దందా అందరికీ తెలిసిందేనని అన్నారు. టీడీపీ నాయకుల కబ్జాలో ఉన్న అసైన్డ్ భూములు అభివృద్ధి కోసం తీసుకుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేకే రాజు విమర్శించారు.




## 'జగనన్న పచ్చతోరణం'పై ప్రత్యేక దృష్టి: పెద్దిరెడ్డి

తిరుపతి,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న పచ్చతోరణంపై ప్రత్యేక దృష్టి పెట్టామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గ్రామాల్లో మొక్కలను పెంచే బాధ్యతను సర్పంచ్‌లకు అప్పగిస్తున్నామని.. పైలట్ ప్రాజెక్ట్‌గా చిత్తూరు జిల్లాను ఎంపిక చేశామని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన నరేగా పనులపై విచారణ జరుగుతోంద న్నారు. ఇప్పటికే రూ. 5లక్షలలోపు పెండింగ్‌లో ఉన్న నరేగా బిల్లులను (మిగతా 2లో..)

# ఆపరేషన్ జీవీఎంసీ..!




విశాఖపట్టణం, జూన్ 12, :శాఖ కార్పోరేషన్ ఏపీలోనే అతి పెద్దది. దాదాపు వంద వార్డులు కలిగిన ఈ కార్పోరేషన్ మెగా సిటీకి గుండె కాయ లాంటిది. విశాఖ సిటీలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి అంటే కార్పోరేషన్ ఆమోద ముద్ర పడాల్సిందే. మూడు నెలల క్రితం జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని సాధించి కార్పోరేషన్ మీద జెండా ఎగరేసింది. అంతే కాదు, విశాఖ పాలనను తన స్వాధీనంలోకి తెచ్చుకుంది. వైసీపీకి ఇది అవసరం. ఎందుకంటే విశాఖ పరిపాలనా రాజధానిగా త్వరలో మారబోతోంది. దాంతో జీవీఎంసీ లో పవర్ లో ఉండడం అన్నది కలసి వస్తున్న విషయం.ఇదిలా ఉంటే విశాఖ కార్పోరేషన్ లో వైసీపీ మొత్తం 98 వార్డులకు గానూ 80కి పైగా గెలుచుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. టీడీపీని డజన్ సీట్లకు మాత్రమే పరిమితం చేయాలని కూడా ప్లాన్ వేసింది. కానీ అనూహ్యంగా ముందుకు వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం టీడీపీకి లాభించింది. దాంతో ముప్పయి వార్డులు దాకా టీడీపీ పరం అయ్యాయి. వైసీపీకి చూస్తే 58 వార్డులతో బొటాబొటీ మెజారిటీ దక్కింది. దాంతో ఇపుడు జీవీఎంసీలో బలమైన ప్రతిపక్షంగా టీడీపీ ప్రతీ దానికీ మోకాలడ్డే పరిస్థితి ఉంది.విశాఖలో ముడసర్లోవ ప్రాంతంలో ఖాళీ స్థలంలో అద్భుతమైన పార్కుని నిర్మించాలని వైసీపీ ప్రణాళికలు రచిస్తోంది. అయితే కౌన్సిల్ లో దీని మీద తీర్మానం చేయనీయకుండా టీడీపీ అడ్డుకుంది. పార్క్ నిర్మాణం వెనక వైసీపీ స్వార్థం ఉందంటూ టీడీపీ దుమ్మెత్తిపోస్తోంది. ఈ నేపధ్యంలో తమ దూకుడు సాగాలంటే ఆపరేషన్ అపోజిషన్ కి రెడీ కావాల్సిందే అన్న ఆలోచనలో వైసీపీ ఉందని టాక్. ఇందులో భాగంగా ఇప్పటికే ఇండిపెండెంట్ల మీద వైసీపీ కన్నేసింది. (మిగతా 2లో..)



# పల్నాడులో నీటి సమస్యలకు చెక్

గుంటూరు, జూన్ 12, :పల్నాడు ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. పాదయాత్ర సమయంలో గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డితోపాటు, పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ. 2,655 కోట్లతో ప్రభుత్వం ఇప్పటికే పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. పనులకు టెండర్లను పిలిచేందుకు సన్నాహాలు చేస్తోంది. కొత్తగా తయారు చేసిన ప్రతిపాదనల్లో గ్రామీణ ప్రాంతాల్లో మనిషికి వంద లీటర్ల చొప్పున, పట్టణ ప్రాంతాల్లో 125 లీటర్ల చొప్పున తాగునీరు ఇచ్చే విధంగా అధికారులు అంచనా రూపొందించారు. ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో ఈ వాటర్ గ్రిడ్ పనులకు ఆమోదం తెలిపింది. బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి గురజాల నియోజకవర్గంతోపాటు, పెదకూరపాడులోని కొంత భాగానికి తాగునీటిని సరఫరా చేయనున్నారు. దీనికి సంబంధించి రూ.365 కోట్లతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. దీని పరిధిలో 78 ఆవాస ప్రాంతాలకు తాగునీరు ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 2,46,378 మందికి, పట్టణ ప్రాంతాల్లో 74,365 మందికి..మొత్తం 3,20,743 మందికి తాగునీరు ఇవ్వనున్నారు. ఇందుకోసం 0.4910 టీఎంసీల నీరు అవసరం కానుంది. నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుంచి మాచర్ల, వినుకొండ, నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు, తాడికొండ, ప్రత్తిపాడు, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో కొంత భాగానికి తాగునీరు అందివ్వనున్నారు. దీని ద్వారా మొత్తం 35 మండలాల్లోని 904 ఆవాస ప్రాంతాలకు తాగునీరు అందనుంది. దీని కోసం రూ.2,300 కోట్లతో ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో 19,41,030 మందికి, పట్టణ ప్రాంతాల్లో 2,84,777 మందికి.. మొత్తం 22,25,807 మందికి తాగునీరు అందనుంది. దీని కోసం 3.2947 టీఎంసీల నీరు అవసరమవుతోందని అధికారులు అంచనా వేశారు. మొత్తం బుగ్గవాగు, నాగార్జున సాగర్ రిజర్వాయర్ల పరిధిలో 12 నియోజకవర్గాల్లోని 40 మండలాల్లో 982 ఆవాస ప్రాంతాల్లో తాగునీరు అందనుంది. దీని కోసం మొత్తం రూ. 2,665 కోట్ల పనులకు ప్రభుత్వంఅనుమతి ఇచ్చింది.దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 21,87,408 మందికి, పట్టణ ప్రాంతాల్లో 3,59,142 మందికి.. మొత్తం 25,46,550 మందికి పుష్కలంగా నీరు అందించనున్నారు. దీని కోసం మొత్తం 3.7857 టీఎంసీల నీరు అవసరం కానున్నట్లు అధికారులు తెలిపారు. బుగ్గవాగు, నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో కలి పి 8.95 కిలో మీటర్ల మేర పంపింగ్ చేయనున్నారు. దీని పరిధిలో 45ఎంఎల్‌డీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఒకటి, మూడు 100 ఎంఎల్‌డీ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉంటాయి. సంప్‌వెల్స్ మొత్తం 62 ఉండనున్నాయి. ఓహెచ్‌డీఆర్‌ఎస్‌లు 38, అడిషనల్ ఓహెచ్‌ఎస్‌ఆర్‌ఎస్‌లు 422 ఉండనున్నాయి. మొత్తం కెపాసిటీ ఆఫ్ పంప్‌సెట్స్ (హెచ్‌పీఎస్) 9,820 అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈప్రాజెక్ట పూర్తయితే పల్నాడు ప్రజలకు తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం కానుంది.

## కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటు, కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా:- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు హామీ



నరసరావుపేట, జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: లిస్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు టీడీపీ కార్యకర్త షేక్ శ్రీను బాజీ బాబు ఈరోజు ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు నల్లగార్లపాడు గ్రామానికి వచ్చి షేక్ శ్రీను బాజీ బాబు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం డా??చదలవాడ మాట్లాడుతూ షేక్ శ్రీను బాజీబాబు ఆకస్మికంగా మృతి చెందటం బాధాకరమని పార్టీ బలమైన కార్యకర్తను కోల్పోయిందని బాధిత కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం మరియు నిత్యావసర వస్తువులు అందజేసి గ్రామాలలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న గ్రామ నాయకులు,కార్యకర్తలను అండగా ఉండి కంటికీ రెప్పవలె కాపాడుకుంటామని గ్రామ స్థాయిలో ఉండే నాయకులు,కార్యకర్తలు ఐకమత్యంగా సమస్యల పై పోరాటం చేయాలని గ్రామస్థాయి నాయకులకు ,కార్యకర్తలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, గ్రామ టీడీపీ నాయకులు రాఘవ రెడ్డి,యల్లమందా రెడ్డి,రామారావు,రమణారెడ్డి,సుబ్బారావు,నవతరం పార్టీ నాయకులు డా.గోదా రమేష్ కుమార్,అంకమ్మరావు, నాగభూషణం,యేసుబాబు,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో 104 వైద్యసేవలు

వేటపాలెం, జూన్ 12 (సత్యాగ్రహం): వేటపాలెం 3వ సచివాలయంలో డాక్టర్ రత్నకుమార్ సాల్మన్ అధ్వర్యంలో శనివారం 104 వైద్యసేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 104 సర్వీస్ లెవల్ 2 గా మార్చి సచివాలయాల ద్వారా వైద్యాన్ని అందించడం జరుగుతుందని మన మండలంలో 18 సచివాలయాలకు వెళ్లి అక్కడి ప్రజలకు వైద్యసేవ అందిస్తూ ఒక ఇంటి వైద్యునిగా, గ్రామ వైద్యునిగా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. శనివారం వేటపాలెం 3వ సచివాలయ ఎంపిపి స్కూల్ ప్రాంగణంలో ఉదయం 9.30 గంటల నుండి 4.30 వరకు ఓపి చూడడం, వైద్య పరీక్షలు జరిపి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నెల రెండోవ శనివారం వేటపాలెం గ్రామంలోని 3వ సచివాలయ పరిధిలో 104 వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని గ్రామా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కె బేబి సుసన్న, డిఈఓ కృపాసాగర్, పైలెట్ ఆశీర్వాదం, ఆశావర్కర్స్ కస్తూరి, రజని, శారద, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు

**-బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశ్న నరేంద్ర వర్మ**



పిట్టలవానిపాలెం,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: విపత్కర కరోనా సమయంలో తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా, అంకితభావంతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశ్న నరేంద్ర వర్మ హర్షం వ్యక్తం చేశారు.శనివారం మండలంలోని పిట్టలవానిపాలెం, చందోలు గ్రామాల్లో ప్రభుత్వ వైద్యశాల నందు ఫ్రంట్ లైన్ వారియర్స్ అయినా వైద్య సిబ్బందికి స్వీట్ బాక్సులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు పంపిన ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం మీరు చేస్తున్న త్యాగాలకు ఎప్పటికీ మీకు రుణపడి ఉంటామని, భగవంతుడు మిమ్మల్ని ఆరోగ్యంగా చూడాలని ఈ సందర్భంగా కోరుకుంటునామన్నారు.ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు సాంబమూర్తి రాజు ,నియోజకవర్గ ఉపాధ్యక్షుడు యం. డి అఫ్జల్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం. డి ఖాసీం, మైనార్టీ సెల్ మీరా, ఎం. డి రాజాక్, వెంకట్రామయ్య, వెనుగంటి శ్రీనివాసరావు, దావీదు, శివయ్య, నరసరాజు, సాంబయ్య, రంగయ్య, బత్తుల శ్రీనివాస్ రావు, వెస్లీ, దిలీప్, సుధాకర్, పీటర్ పాల్, ఆశా వర్కర్లు,ఏ.ఎన్.యమ్ లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా:నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. అరవింద బాబు



నరసరావుపేట,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: లినరసరావుపేట నియోజకవర్గంలోని టీడీపీ నాయకుల,కార్యకర్తల కుటుంబాలకు పూర్తిగా అండగా ఉంటానని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట నియోజకవర్గంలో నరసరావుపేట మండలంలోని కొండకావురు గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన శంకర్ రావు మరియు పమిడిమర్రు గ్రామ పార్టీ కార్యకర్త గాలం కోటేశ్వరరావులు ఆకస్మికంగా మృతి చెందడంతో ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు నిత్యావసరాలను అందించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. అరవింద బాబు.అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలోని నాయకులకు,కార్యకర్తలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని,నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు పై పోలీసులు బనాయించిన అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని కార్యకర్తలను రక్షించేందుకు ఎంతవరకైనా పోరాటానికి సిద్ధమని ఇప్పటికే కొన్ని గ్రామాలలో పక్షపాతం చూపిస్తూ చాలా సంవత్సరాలుగా పెన్షన్లు పొందుతున్న వయో వృద్ధుల పింఛన్లు ఆపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కూడా తమ పార్టీ వారి పట్ల పక్షపాతం చూపిస్తున్నారని ఇదేమని ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు గురి చేస్తున్నారని తమ కార్యకర్తలను,నాయకులను బెదిరింపులకు గురి చేయాలని చూస్తే సహించేది లేదని ప్రభుత్వం చేసే అవినీతి అక్రమాలపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని టీడీపీ నాయకులు,కార్యకర్తల పై పోలీసులు బనాయించే అక్రమ కేసులకు భయపడవద్దని పూర్తి స్థాయిలో అండగా ఉండి ఆదుకుంటామని స్థానిక నాయకులు,కార్యకర్తలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండరుపల్లి విశేశ్వరావు,టీడీపీ నాయకులు వసంత శ్రీనివాసరావు, గుర్రపాసలా రామకృష్ణ, మేకల సైదారవు,మనుకొండ జాహ్నవి తదితరులు ఉన్నారు.

## పేదలకు ఆసరా జగనన్న తోడు భరోసా:గడ్డి పర్తి చిన్నబాబు



బెల్లంకొండ: (ప్రజా పాలన) జగన్ అన్న తోడు పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి వడ్డీలేని రుణాలను కరోనా కష్టకాలంలో కూడా పేదలకు ఆసరాగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలుస్తుందని బెల్లంకొండ వైసిపి నాయకులు గడ్డి పర్తి చిన్నబాబు తెలిపారు శనివారం నాడు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో చిరు వ్యాపారులకు తోడుగా నిలవాలని వారి జీవన విధానాన్ని మార్చాలని అంతేగాక వారందరినీ ఆర్థికంగా ముందుకు తీసుకెళ్ళి వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఒక మంచి ఆలోచానా విధానంతో జగనన్న తోడు పథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు చిరు వ్యాపారులు అధిక వడ్డీలు తీసుకుని పెట్టుబడులు పెట్టి ఎంతో నష్టపోతున్నారని వారిని గుర్తించి పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరించే విధంగా ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయం తీసుకుని ఒక్కొక్కరికి ప్రతి సంవత్సరం పదివేల రూపాయల చొప్పున వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు వారు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు ప్రస్తుత కరోనా కష్టకాలంలో దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రులు అమలు చేయని విధంగా ఈ రాష్ట్ర ప్రజానీకం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు అలాగే వీధుల్లో తిరుగుతూ చిరు వ్యాపారులకు ఆదుకోవడమే ధ్యేయంగా ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా వడ్డీలేని రుణాలను జమ చేస్తుందని తెలిపారు అంతేగాక ప్రభుత్వ పథకాలను ఒక నిర్దిష్టమైన అమలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముఖ్యమంత్రి సంక్షేమ క్యాలెండర్ ను విడుదల చేసి క్రమం తప్పకుండా తేదీల మేరకు అర్హులైన వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి హామీలను దశలవారీగా నెరవేరుస్తూ న్నారని గడ్డి పర్తి బాబు తెలిపారు

## ఆపరేషన్ జీవీఎంసీ..!

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా ముగ్గురు ఇండిపెండెంట్ కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, కందుల నాగరాజు, సాధిక్ విజయసాయిరెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో వైసీపీ బలం 61కి చేరుకుంది.ఇక టీడీపీ మీదనే వైసీపీ చూపు ఉందని అంటున్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలోని కొందరు కార్పొరేటర్లు వైసీపీ అధినాయకులకు టచ్ లోకి వచ్చారని అంటున్నారు. వారితో పాటు విశాఖ సిటీలో ఉన్న మరికొందరిని కలుపుకు వైసీపీ కండువా కప్పేయడానికి స్కెచ్ గీస్తున్నారు అంటున్నారు. అంటే 30 మంది టీడీపీ కార్పొరేటర్లలో కనీసంగా 15 మంది దాకా ఫ్యాన్ నీడకు చేరిపోయేలా అధికార పార్టీ భారీ ప్లాన్ రెడీ చేసి పెట్టిందని అంటున్నారు. విశాఖకు రాజధాని షిఫ్ట్ అయ్యేలోగా ఈ ఆపరేషన్ పూర్తి అవుతుంది అంటున్నారు. మొత్తానికి విశాఖ రాజధాని అయ్యేవేళకు తమ్ముళ్ల గొంతు ఎక్కడా వినిపించకూడదన్న పట్టుదల అయితే వైసీపీలో కనిపిస్తోంది. మరి ఇది ఎంతమేరకు వర్కౌట్ అవుతుందో చూడాల్సిందే.

## కరోనా మెడిసిన్స్, పరికరాలపై పన్నులు తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)

పన్నులను తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నది. బ్లాక్ ఫంగస్ చికిత్సలో వాడే రెండు ఔషధాలు ఆంఫోటెరిసిన్ బీ, టోసిలిజుమాబ్‌కు జీఎస్టీ మినహాయింపు ఇచ్చారు. రెమ్‌డెసివిర్‌పై పన్ను 12 నుంచి 5 శాతానికి తగ్గించారు.అంబులెన్స్ సేవలపై జీఎస్టీ 28 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. వ్యాక్సినేషన్‌పై జీఎస్టీ 5 శాతం యథాతథంగా ఉంచారు. ఆక్సిజన్ యూనిట్లు, ఉత్పత్తి యంత్రాలపై జీఎస్టీ తగ్గించారు. కొవిడ్ మెడిసిన్స్, టెస్టింగ్ కిట్లు, పల్స్ ఆక్సీమీటర్లపై జీఎస్టీ తగ్గించారు. ఆక్సిజన్, మాస్కు, కొవిడ్ టెస్టు కిట్లు, పల్స్ ఆక్సిమీటర్లు, వెంటిలేటర్లపై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గించారు. కొత్త ధరలు సెప్టెంబర్ నెలఖారు వరకు అమల్లో ఉంటాయి అని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

## 'జగనన్న పచ్చతోరణం'పై ప్రత్యేక దృష్టి: పెద్దిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించామని.. మిగిలిన పనులకు విజిలెన్స్ నివేదిక రాగానే చెల్లిస్తామని ఆయన వెల్లడించారు. మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. మామిడికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

## ఏపీలో కొత్తగా 6,952 కరోనా కేసులు

అమరావతి : గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 1,08,616 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 6,952 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 18,03,074 మందికి కరోనా వైరస్ సోకింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 58 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 11,882కు చేరింది. గడిచిన 24 గంటల్లో 11,577 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 16 లక్షల 96 వేల 880 మంది డిశ్చార్జ్ అయ్యారు.ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శనివారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 91,417 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,03,48,106 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## 14.15 తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి:సిఐటియు



నందిగామజూన్12ప్రజాపాలన:ఈ నెల14.15 తేదీ ల్లో జరిగే రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమ్మె ను జయప్రదం చేయాలని నందిగామ మున్సిపల్ కార్మి కులు నిరసన తెలియజేయడం జరిగినది.ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నందిగామ కార్యదర్శి కె గోపాల్ మాట్లాడుతూ కార్మికులు ముఖ్యంగా కరోనా సమయంలో కార్మికులందరికీ సానిటేషన్ మాస్కులు బ్లౌజులు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ ఈ ఎస్ఐ అమలు చేయాలనికార్మికుల దగ్గర నుండి అ యితే పీఎఫ్ ఈఎస్ఐ కోసం అమౌంట్ కట్ చేసుకుం టున్నారు కానీ కార్మికులకు మాత్రం పీఎఫ్ ఈఎస్ఐ ఆఫీస్ కి వెళితే మీ పేర్లు లేవు అని చెప్పే చెబుతున్నా రు దీని వల్ల కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నా రు.తక్షణమే అధికారులు ఈ సమస్యను పరిష్కరిం చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారుఈ కార్యక్ర మంలో ముందుగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సైదా నరేష్ మాణిక్యం ప్రసాదుపిచ్చయ్య కోటయ్య నాగరాజు బేబీ పాల్గొన్నారు.

## 322 మందికి కోవి షీల్డ్ వ్యాక్సినేషన్



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని వెంకటాయపాలెం కందిపాడు గ్రామాల్లో 322 మందికి కోవిడ్ షీల్డ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వి. ప్రదీప్ తెలిపారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ కంది పాడు గ్రామంలో 157 మందికి వెంకటాయపాలెం గ్రామంలో 165 మందికి కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేసినట్లు వారు పేర్కొన్నారు టీకా వేయించుకునేందుకు హాజరయ్యే 5 సంవత్సరాల లోపు పిల్లల తల్లులు వారి వెంట పిల్లలను తీసుకోరాకూడదని వారు సూచించారు టీకా కు వచ్చు వారు తప్పనిసరిగా ముఖానికి మాస్క్ శానిటైజర్ తో హాజరుకావాలని ఆశ కార్యకర్తల ద్వారా ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చినట్లు సాంసన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సిహెచ్. శ్రీనివాసరావు. షేక్ బాషా. ఎం. ఫ్లారెన్స్. ఆరోగ్య కార్యకర్తలు వై.పాప. కె.వి సుబ్బమ్మ. ఆశా కార్యకర్తలు హనుమాయమ్మ పంచాయితీ కార్యదర్శులు వాలంటీర్లు డిజిటల్ అసిస్టెంట్ ల్లు పాల్గొన్నారు

## మీ సేవలు హ్యాట్సాఫ్..:బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశ్న నరేంద్ర వర్మ



బాపట్ల జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: లిశనివారం పిట్టలవానిపాలెం మండలంలోని పిట్టలవానిపాలెం మరియు చందోలు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ఫ్రంట్ లైన్ వారియర్స్ అయినా వైద్య సిబ్బందికి స్వీట్ బాక్సులను మరియు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు పంపిన ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

వైద్యో నారాయణో హరిః" అన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా, అంకితభావంతో ప్రజలకు వైద్యసేవలందిస్తోన్న మీకు హ్యాట్సాఫ్మా కోసం మీరు చేస్తున్న త్యాగాలకు ఎప్పటికీ మీకు రుణపడి ఉంటాము భగవంతుడు మిమ్మల్ని ఆరోగ్యంగా చూడాలని కోరుకుంటున్నాను, తన అభిప్రాయాలను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు సాంబమూర్తి రాజు,నియోజకవర్గ ఉపాధ్యక్షుడు యం. డి అప్జల్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం. డి ఖాసీం, మైనార్టీ సెల్ మీరా, ఎం. డి రాజాక్, వెంకట్రామయ్య,వెనుగంటి శ్రీనివాసరావు, దావీదు,శివయ్య నరసరాజు, సాంబయ్య, రంగయ్య , బత్తుల శ్రీనివాస్ రావు,వెస్లీ , దిలీప్,సుధాకర్, పీటర్ పాల్,ఆశా వర్కర్లు,ఏ.ఎన్.యమ్ లుతదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలిద్దాం.. భావి భారత పౌరులను కాపాడుదాం:ఇనకొల్లు పోలీస్ రావు



బాపట్ల జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలిద్దాం భావి భారత పౌరులను కాపాడుదాం అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ ఛైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు అన్నారు.శనివారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని చందోలు యన్ యస్ యల్ మధ్యలో ఉన్న వలస కార్మికుల కుటుంబాల దగ్గర నిర్వహించారు.ఈ సందర్భంగా ఇ.పోలీస్ రావు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ దేశానికి గొడ్డలిపెట్టు అని అన్నారు. బాల్యము భారం కాకూడదని సంతోషంతో గడపాలి అని అన్నారు.ఈ సందర్భంగా వలస కార్మిక కుటుంబలో ఉన్న చిన్నారులు అందరికి ఆహార పొట్లాలు పంపిణీ చేసి అందరును దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలో చేర్పించాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ రావు తో పాటుగా గా రెడ్ క్రాస్ సభ్యులు ఎం. ఒబద్యా తదితరులు పాల్గొన్నారు.

# జులై నెల నుంచి డ్రైవింగ్ లైసెన్స్ కొత్త రూల్స్

ఒంగోలు,జూన్12(ప్రజాపాలన ప్రతినిధి ):కేంద్ర ప్రభుత్వం వాహనదారులకు తీపికబురు అందించింది. డ్రైవింగ్ లైసెన్స్కు సంబంధించిన రూల్స్ సవరించింది. కొత్త రూల్స్ వల్ల చాలా మందికి బెనిఫిట్ కలుగనుంది. మరీముఖ్యంగా లెర్నర్స్ లైసెన్స పొందటానికి ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదు. ఇంట్లో నుంచే లెర్నింగ్ లైసెన్స్ పొందొచ్చు.కొత్త రూల్స్ జూలై 1 నుంచి అమలులోకి రానున్నాయి. కొత్త రూల్స్ అమలులోకి వచ్చిన తర్వాత వాహనదారులు లెర్నింగ్ లైసెన్స్ తీసుకోవడానికి ఆర్టీఓ ఆఫీస్కు వెళ్లాల్సిన పని లేదు. ఇంట్లో నుంచే లెర్నింగ్ లైసెన్స్ పొందొచ్చు. కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్కు అనుగుణంగా సారథి సాఫ్ట్వేర్లో కూడా మార్పులు చేస్తోంది.మీరు ఆన్లైన్లో లెర్నింగ్ లైసెన్స్ పొందటానికి రాష్ట్ర ప్రభుత్వపు ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వెబ్సైట్కు వెళ్లాలి. లేదంటే పరివాహన్ లేదా సారథి వెబ్సైట్లలోకి వెళ్లాలి. అక్కడి నుంచి లెర్నింగ్ లైసెన్స్ కోసం అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఫీజు కూడా ఆన్లైన్లోనే చెల్లించాలి.ఆన్లైన్ టెస్ట్ కూడా మీరు మీ ఇంట్లో నుంచే పూర్తి చేయొచ్చు. ఆర్టీవో ఆఫీస్కు వెళ్లక్కర్లేదు. టెస్ట్లో పాస్ అయిన వారు లెర్నింగ్ లైసెన్స్ పొందొచ్చు. తొలిగా ఈ సేవలు ఉత్తరప్రదేశ్లో అందుబాటులోకి రానున్నాయి. తర్వాత ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుంది.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలను వినియోగించుకోండి:ఇన్కమ్ టాక్స్ అధికారి బొడ్డు వెంకటేశ్వరరావు

సింగరాయకొండ,జూన్12(ప్రజాపాలన ప్రతినిధి ): సింగరాయకొండ మండలం శానంపూడి పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన కాలనీ వాసులకు వంద మందికి దుప్పట్లు, రెండు వందల మందికి భోజనం శనివారం అందించారు. ఉలవపాడు గ్రామానికి చెందిన దామతోటి సుబ్బులమ్మ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందు వాచ్ మన్ గా పనిచేస్తూ పరమపదించారు. ఆమె జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు రామకోటమ్మ,సుబ్బలక్ష్మిల సహకారంతో అంబేద్కర్ విగ్రహ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు ఫ్రెండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ బొడ్డు వెంకటేశ్వరరావు మరియు శానంపూడి గ్రామ సర్పంచి బల్లెకూర బ్రహ్మయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారు భారత రాజ్యాంగం నందు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కొరకు పొందుపరిచిన రిజర్వేషన్ల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలహీన వర్గాల పిల్లలకు నిధులు సమకూర్చి వారి ప్రాథమిక విద్యకు మిక్కిలి ప్రాధాన్యతనిస్తూ గిరిజనులకు దేశవ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలను నిర్మించారని, ఈ అవకాశాలను సద్వినియోగపరచుకోని పిల్లలను బాగా చదివించాలని పెద్దలకు సూచించారు. నైతిక విలువలతో కూడిన చదువులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటమే కాకుండా వారి జీవన విధానంలో మార్పు తీసుకువస్తుందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ కమిటి సభ్యులు పులగర కృష్ణయ్య, వై.సుబ్బారావు, జె. రామకోటయ్య మరియు సుబ్బు లమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లిడా"వై.యస్.ఆర్ అర్బన్ క్లినిక్ నిర్మాణానికి శంకుస్థా పన చేసిన ఎమ్మెల్యే డా"మొండితోక జగన్ మోహన్ రావు

**పట్టణంలో 2 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లనిర్మాణం**

**అత్యాధునిక వసతులతో అర్బన్ క్లినిక్లు**



నందిగామజూన్12ప్రజాపాలన: పట్టణంలోని 17 వార్డు నందు కాలనీలో ఎన్.హెచ్.ఎన్ %డ% ఏపీ.హెచ్.ఎస్.ఎస్.పి నిధులు రూ.79,21,305/- ల అంచనా విలువ తో నూతనంగా నిర్మించనున్న డాక్టర్ వైయస్ఆర్ అర్బన్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు ఉచిత వైద్యాన్ని చేరువ చే యాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి ప్రైమరీ హెల్త్ సెంటర్ లు, అర్బన్ హెల్త్ క్లిని క్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.నంది గామ పట్టణానికి 2 అర్బన్ క్లినిక్ లు మంజూరు కాగా పట్టణంలోని 20 వ వార్డు అనాసాగరం పరిధిలో ఒక టి ,17 వ వార్డు కాలనీ పరిధిలో మరొకటి నిర్మాణం చేస్తున్నామని ,అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో 56 ప్రైమరీ హెల్త్ సెంటర్లను నిర్మాణం చేస్తున్నామని ,వీటి ద్వారా ఆయా ప్రాంతాల పరిధిలోని ప్రజలకు ప్ర భుత్వం ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం అందజే యడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ,వైస్ చైర్మన్, కమిషనర్ ,వార్డు సభ్యులు ,మున్సిపల్ అధికారులు మరియు వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారం అండతో వైసీపీ నాయకులు దౌర్జన్యం



ఎమ్మిగనూర్,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని తన స్వగృహంలో ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలంలోని పార్లపల్లి గ్రామంలో నిన్నటి రోజున గ్రామనికి చెందిన టీడీపీ కార్యకర్త టి కేశన్న యాన హనుమప్ప ఆంజనేయ స్వామి గుడి పూజారి గార్లకు చెందిన ఎండోమెంట్ వ్యవసాయ భూమి సుమారు 5 ఎకరాల భూమిలో తమ తాత ముత్తాతలు దగ్గర నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యవసాయ భూమిపై పార్లపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి దౌర్జన్యంగా లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తుంటే లబ్ధిదారులు టి కేశన్న గారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టేటస్ కో ఆర్డర్ తీసుకొని వచ్చి వ్యవసాయ భూమిని సాగు చేయడానికి భూమిని చదును చేయడం జరిగినది. అధికారాన్ని ఆడు పెట్టుకొని వైసిపి నాయకుడు స్థానిక %మీూ% చెన్నాకేశవరెడ్డి ప్రోద్బలంతో సదరు భూమిని అక్రమంగా టి కేశన్న కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేస్తూ సుమారు వందల సంఖ్యలో మంది మార్బలంతో భూమిని ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తే అడ్డు వచ్చిన సదరు భూయాజమానులు వారి కుటుంబ సభ్యులపై దౌర్జన్యాలకు దిగడం వైసిపి రౌడీ రాజకీయాలకు అద్దంపతుడుంది అని పేర్కొన్నారు. తమపై వైసిపి నాయకులు అధికార బలంతో దాడులు చేస్తున్నారు అని పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేసిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరం అని అన్నారు. న్యాయస్థానాల ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించిన వారిపై, అధికార పోలీసుల తీరును తీవ్రంగా పరిగణిస్తూ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి బాధితులకు న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం చేస్తామని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్లపల్లి గ్రామ టిడిపి నాయకులు భీమరాయుడు, మల్లికార్జున, తాజుద్దీన్, నరేష్, విశ్వనాథ్, పాపారాయుడు, ఉరుకుందు, ఖాజా ఉసేన్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యతోపాటు సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం:సర్పంచ్ గుడ్డెపోగు రమేష్

పెద్దారవీడు,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి విద్యార్థికి విద్యాతో పాటు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ అన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మండలంలోని సుంకేసుల జనరల్ పాఠశాల విద్యార్థులకు కందిపప్పు,బియ్యం సర్పంచ్,వైసీపీ నాయకుల చేతుల మీదుగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న, విద్యాశాఖ మంత్రిగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ లు అధికారం చేపటినప్పటి నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు విద్యాభివృద్ధిపై ప్రత్యేక శబ్ద చూపిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మన బడి నాడునేడు లో భాగంగా పాఠశాల అభివృద్ధి చేసుకున్నారని, మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యంకోసం పౌష్ఠికాహారం అందజేస్తున్నారన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థికి 4.5కేజీల కందిపప్పు,2 కేజీల బియ్యం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మెన్ దుగ్గి రమణయ్య,వైసీపీ నాయకులు ఏర్వ సహదేవుడు, వెూటకట్ల మల్లారెడ్డి,దుగ్గి చిన్ననారాయ్య,డి.కాశయ్య,కె.పోలు రాజు,వై.రాజక్,ఉపాధ్యాయులు ఆర్.ఎ.నాగరాజు,ఎ న్.వెంకటేశ్వర్లు, జీ.రమణారెడ్డి,వి. శంకర్ రెడ్డి, చంద్రలీల, మహాజీబీబ్, వాలెంటీర్లు డి.శ్రీనివాసులు, జి.సామేలు,భూదేవి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్కు వచ్చే లాభాలను మెంబర్స్కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 13, జూన్ 2021

# కొత్త దారుల వెతుకులాట

ప్రస్తుత బాధాకర రాజకీయ పరిస్థితుల నుంచి బయటపడేందుకు 'నెహ్రూవియన్' పద్ధతులకు వెళ్ళడం సాధ్యమూ కాదు, వాంఛనీయమూ కాదు. ఆత్మ విశ్వాసపూరిత జాతీయవాదం, ధార్మిక విలువలతో కూడిన లౌకికవాదం, మార్కెట్ సోషలిజం, సామాజిక న్యాయం, పర్యావరణ పరిరక్షణ, భారతీయ ఆధునికత కోసం అన్వేషణ, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యవాదం పట్ల నిబద్ధతతో కూడిన కొత్త సమతుల్య భావజాలాన్ని మనం అభివృద్ధిపరచుకోవాలి. వర్తమాన భారతదేశానికి ఒక భావజాల సమతౌల్యత అవసరం. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే అత్యంత నిరాశామయ కాలంలో మనం ఉన్నాం. భవిష్యత్తు మీద పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగించే ఒక కొత్త మధ్యే మార్గ భావజాలాన్ని ఆవిష్కరించుకోవలసి ఉంది. మన రాజ్యాంగ విలువల పట్ల ప్రజల మనఃస్థితి సంపూర్ణ సానుకూలతతో ఉండేలా ఒక భావజాల ఏకాభిప్రాయాన్ని సృష్టించవలసిన అవసరముంది. ఈ కర్తవ్య నిర్వహణ అంత సులువు కాదు, ఉత్తేజపూరితమూ కాదు. చికాకు పరిచే కార్యమది. అయితే మన ప్రజాస్వామ్యం, లేదా మన గణతంత్ర రాజ్య భవిష్యత్తు అతి, మితవాదాలకు భిన్నమైన ప్రాతిపదికలతో కూడిన భావజాలాన్ని రూపొందించుకుని అనుసరించడంపై ఆధారపడి ఉంది. అత్యవసరంగా పరిష్కరించుకోవల్సిన ప్రస్తుత మేధా, రాజకీయ సమస్యల్లో ఇది ఒకటి. స్వాతంత్ర్యానంతరం తొలి ఐదు దశాబ్దాల పాటు ఉదారవాద ప్రజాస్వామ్యమే మన భావజాలంగా ఉంది. జాతీయవాదం, సామ్యవాదం, లౌకికవాదం, సామాజిక న్యాయం, ఆధునికతతో సమ్మిళితమైన ఈ ఉదారవాద ప్రజాస్వామ్యం మన భావజాల సమతౌల్యతను నిర్వచించేది. కాలం గడుస్తున్న కొద్దీ ఇది బలహీనపడి క్షీణించిపోయింది. ఉదారవాద ప్రజాస్వామ్యం చౌకబారు జనరంజక రాజకీయాలకు దారితీసింది. జాతీయవాదం శుష్కనినాదంగా మిగిలిపోయింది. సామ్యవాదం లాభాల ప్రైవేటీకరణ, సమస్యల సామాజికీకరణగా పరిణమించింది. లౌకికవాదం రాజకీయ అవకాశవాదమైపోయింది. సామాజిక న్యాయం కులఆధారిత రిజర్వేషన్లకే పరిమితమయింది. ఆధునికత సాంస్కృతిక బానిసత్వానికి ఒక ముసుగు అయింది. మరి ఇటువంటి భావజాలం పట్ల ప్రజలు విముఖులు కావడంలో ఆశ్చర్యమేముంది? పాతిక సంవత్సరాలుగా ప్రజలు మృదు నిరంకుశాధికారతత్వం, కలహశీల, సంకుచిత జాతీయవాదం, మార్కెట్ ఆరాధన, అధిక సంఖ్యాకవాద ధోరణులు, కుల దురభిమానాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ భావజాల వైఖరులు మన రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమైనవి. సామాజిక అంతరాలు, ఆర్థిక అసమానతలు పెచ్చరిల్లిపోయేందుకు దోహదం చేస్తున్న ఈ విషపూరిత భావజాలం గురించి ప్రతి భారతీయుడూ కలవరపడి తీరాలి. సమాజంలో ఎటువంటి సుస్థిరతకు దోహదం చేయని ఈ భావజాలం మన గణతంత్ర రాజ్య నిర్మాతల స్వప్నాలు, ఆశయాలు, సంకల్పాలకు పూర్తిగా భిన్నమైన భారత్‌ను రూపొందిస్తుంది. అదే జరిగిన పక్షంలో దేశంలో సమైక్యత, సమగ్రత కొరవడుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. నిజమే, మన ప్రస్తుత రాజకీయ పరిస్థితులు చాలా బాధాకరంగా ఉన్నాయి. అయితే ఈ దుస్థితి నుంచి బయటపడేందుకు మనం తొలినాటి 'నెహ్రూవియన్' భావజాల ఏకాభిప్రాయానికి వెళ్లలేము. వామపక్ష–ఉదారవాద– ప్రగతిశీల రాజకీయాలు నెహ్రూవియన్ పద్ధతులు పోవాలని కోరుతున్నాయి. అయితే అది సాధ్యమూ కాదు, వాంఛనీయమూ కాదు. ఎందుకంటే పాత భావజాల ఏకాభిప్రాయం భ్రష్టమయింది. పర్యావరణ సమస్యలకు అది ప్రాధాన్యమివ్వలేదు. కులం, జెండర్ అసమానతలను, ప్రజల సాంస్కృతిక, మతపరమైన మనోభావాలను పట్టించుకోలేదు. ఈ పరిస్థితుల్లో కొత్త భావజాల సమైక్యతను సృష్టించుకోవడం మినహా మనకు మరో ప్రత్యామ్నాయం లేదు. కొత్త భావజాల సమతౌల్యతలో ఉండి తీరాల్సిన ఏడు అంశాల గురించి విశదంగా చూద్దాం. కొత్త సైద్ధాంతిక సమతౌల్యత నిజమైన, ఆత్మ విశ్వాసపూరితమైన జాతీయవాదం నుంచి ప్రభవించి తీరాలి. ప్రస్తుతం ప్రజల మనస్సులను బలీయంగా ప్రభావితం చేస్తున్న నిస్సార, కర్కశ జాతీయవాదానికి అమూర్త అంతర్జాతీయవాదం, జాతీయవాదానంతర వాదాలు సమాధానాలు కానేకావు. యూరోపియన్ మేధావులలాగా మనం జాతీయవాదాన్ని ఉపేక్షించలేము. మన మహోన్నత జాతీయోద్యమం, స్వాతంత్ర్య పోరాట సంప్రదాయాలు, విలువల నుంచి ప్రేరణ పొందిన దేశభక్తి ప్రపూరిత జాతీయవాదాన్ని ఇప్పుడు మనం పెంపొందించుకోవాలి. భారత్‌ను గర్వకారణంగా భావిస్తూ ఆ భావనకు వాస్తవిక అర్థాన్ని సమకూర్చాలి. బాహ్యంగా, అంతర్జాతీయ సమాజంలో మనదైన ప్రముఖ స్థానాన్ని సాధించుకోవడంబీ అంతర్గతంగా, మన సమాజంలోని సకల వైవిధ్యాలను సమాదరించే జాతీయ సమైక్యతను నిర్మించుకోవడం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుంది. రెండో అంశం మన సాంస్కృతిక, ధార్మిక విలువలతో దృఢంగా పెనవేసుకున్న లౌకికవాదాన్ని అభివృద్ధి పరచుకోవలసిన అవసరం ఉంది. ఈ పుణ్యభూమి సంప్రదాయాలలో మూలాలు లేని లౌకికవాదం మత సంకుచితత్వాన్ని ఓడించలేదు. లౌకికవాదం గురించి పాశ్చాత్య విజ్ఞులు సాగించే చర్చల్లో, రాజ్యానికి మతానికి ఎటువంటి సంబంధముండకూడదనేది ఒక ప్రధాన అంశం. అయితే మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ప్రజల మధ్య మతపరమైన ఘర్షణలుబీ మత తెగల మధ్య కలహాలు. 'సర్వ ధర్మ సంభవ్' అన్న ఆదర్శాన్ని ఆచరించే రాజ్యవ్యవస్థ మనకు కావాలి. రాజ్యం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ అన్ని మతాలకు సమాన దూరంలో ఉండాలి. ఏ మతసమూహం పట్ల ఎటువంటి వివక్ష చూపకూడదు. అదే సమయంలో ఏ మత సమూహంలోనైనా అణచివేత, అన్యాయాలకు వ్యతిరేకంగా నిష్పాక్షిక చర్యలు చేపట్టాలి. మత సంప్రదాయాలను ఉపేక్షించడం వల్ల లౌకిక రాజ్యవ్యవస్థను నిర్మించలేం. మన మత సంప్రదాయాలు అన్నిటితోనూ సమరీతిలో అనుబంధాన్ని నెలకొల్పుకోవాలి. మూడో అంశం అట్టడుగు స్థాయి వ్యక్తి శ్రేయస్సుకు ప్రాధాన్యమిచ్చే మార్కెట్ సోషలిజాన్ని అభివృద్ధి పరచుకునేందుకు మనం కృషి చేయాలి. పెట్టుబడిదారీ వ్యవస్థలోని అసమానతలకు ఉద్యోగి స్వామ్య వ్యవస్థ ఆధ్వర్యంలోని రాజ్య సామ్యవాదం సమాధానం కానేకాదు. మార్కెట్ మన జీవితంలో ఒక అంతర్భాగం అన్న సత్యాన్ని మనం అంగీకరించి తీరాలి. మన అర్థనీతి ' గా పరిణమించాలి. అంటే నైతిక విలువలు, పర్యావరణ సుస్థిరతతో ఆర్థిక హేతుబద్ధతను సమన్వయపరచాలి. సంక్షేమ విధానాల ప్రాధాన్యం మౌలిక అవసరాలయిన ఆహారం, గృహవసతి నుంచి ఉపాధి, విద్య, ఆరోగ్యభద్రతకు మారాలి. నాలుగో అంశం సామాజిక న్యాయం. ఈ లక్ష్యసాధనకు బహుముఖ దృక్పథాన్ని అనుసరించాలి. దీనివల్ల వర్తమాన రాజకీయాలను అమితంగా ప్రభావితం చేస్తున్న అస్తిత్వ నిరాకరణ, అస్తిత్వ ఆరాట ధోరణులను అధిగమించడం సాధ్యమవుతుంది. అయితే ఇందుకు వర్తమాన భారతదేశంలోని కుల అసమానతలను అంగీకరించి, వాటి నిర్మూలనకు గతంలో కంటే మరింత చిత్తశుద్ధితో కృషిచేయవలసిన అవసరముంది. అలాగే ఇతర సామాజిక అసమానతలను (–జెండర్, లైంగికత, వర్గం, ప్రాంతం, మతసమూహం, గ్రామీణ పట్టణ అంతరాలు) గుర్తించి తీరాలి. ఈ సమస్యల పరిష్కారానికి రాజ్యవ్యవస్థ విధానపరంగా ప్రతిస్పందించాలి. సామాజికన్యాయ సాధనకు ప్రధాన ఉపకరణంగా పరిగణిస్తున్న కులఆధారిత రిజర్వేషన్ల విధానంలో స్వల్ప మార్పులు చేయాలి. అలాగే చట్టసభలలోను, రాజకీయ వ్యవస్థలలోనూ మహిళలు, అణగారిన వర్గాల వారికి సముచిత ప్రాతినిధ్యం కల్పించటంపై మరింత శ్రద్ధాసక్తులు చూపాలి. ఐదో అంశం పర్యావరణ పరిరక్షణ. ప్రతి రాజకీయ ఎజెండాలోనూ దీనికి అగ్రప్రాధాన్యం ఉండితీరాలి. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని, ముఖ్యంగా ఆదివాసీ సమాజాల విచ్ఛిన్నతనూ ఇంకెంత మాత్రం ఉపేక్షించకూడదు. అలాగే వాతావరణ మార్పును నిరాకరించడం అవివేకమే అవుతుంది. జల్ జంగల్ –జమీన్ పై ప్రజల నియంత్రణ కోసం జరిగిన ఉద్యమాలే ప్రజా పర్యావరణవాదానికి పునాదులు వేశాయి. వ్యవసాయ విధానాలు, పద్ధతులలో కూడా మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆరో అంశం మన సాంస్కృతిక విధానాలు, రాజకీయాలు భారతీయ ఆధునికతను అన్వేషించాలి. ఆ అన్వేషణే వాటికి స్ఫూర్తి కావాలి. ఆ అన్వేషణ మన స్వాతంత్ర్యోద్యమ విలువలను నిండుగా ప్రతిబింబించి తీరాలి. దీనివల్ల మనం నిస్సారమైన, అనుకరణ ప్రాయమైన ఆధునికతను త్యజించగలుగుతాము. ఇందుకు గాను మనం సమున్నత నాగరికతా వారసత్వాన్ని పునర్నిర్మించుకోవాలి. అదే సమయంలో విశాల దృక్పథంతో ప్రపంచవ్యాప్తంగా ప్రతి సమాజం నుంచి నేర్చుకోవాలి. భారతీయ భాషల సమగ్ర వికసానికి కృషి చేయాలి. పాఠశాల స్థాయి నుంచే మన జ్ఞానసంప్రదాయాలను సముచిత రీతిలో గౌరవించే విద్యావిధానాలను రూపొందించుకోవాలి. ఆఖరి అంశం ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యవాదానికి మనం నిబద్ధమై తీరాలి. అది ఒక లక్ష్యంగా, ఒక సాధనా మార్గంగా ఉండాలి. ప్రజాస్వామ్యమంటే రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం, సంస్థల నిర్మాణం, ఎన్నికల నిర్వహణ మాత్రమే కాదనే వాస్తవాన్ని మనం గుర్తించి తీరాలి. వివేకశీలురైన, సమాన ప్రతిపత్తిగల పౌరులతో కూడిన ఒక రాజకీయ సమాజాన్ని నిర్మించుకోవడవే ప్రజాస్వామ్య పరమార్థం. రాజకీయ అధికారాల వికేంద్రీకరణ, సహజ వనరుల సమలభ్యత, విధాన నిర్ణయాలలో ప్రజలకు ప్రత్యక్ష పాత్ర కల్పించడం ద్వారా ఆ సమున్నత ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధిపరచుకోవాలి. నిజానికి ఇవేవీ కొత్త అంశాలు కావు. అవన్నీ మన రాజ్యాంగంలో ఉన్న విలువలే. వాటిని విశదీకరించాను. ప్రజల జీవితాలతో వాటికి ప్రగాఢ సంబంధం నెలకొల్పేందుకు ప్రయత్నించాను. ఈ దృష్ట్యా ఒక కొత్త భావజాల సమతౌల్యతను సృష్టించడం కేవలం విద్యావిషయిక లేదా మేధా కర్తవ్యం కాదు అందుకు ప్రజాభిప్రాయాన్ని మౌలికంగా మార్చివేయవలసి ఉంది. ఇదొక రాజకీయ సవాల్.

## బాలకార్మికులు

అమ్మా, నాన్న లకు దూరమైన బాల్యం,
పేదరికంలో మగ్గుతున్న నేటి బాల్యం,
బడికి వెళ్ళి చదువుకునే స్థోమత లేని బాల్యం,
పనికి వెళ్ళకుంటే పూట గడవని బాల్యం,
రెక్కాడితే గానీ డొక్క నిండని బాల్యం,
దొరలవద్ద గాసం కుదిరిన బాలలు,
పరుల వద్ద బానిసలుగా బతికేటి బాలలు,
గొర్రెల కాపరులుగా మారిన బాలలు,
హోటళ్లలో పనిచేసే బాల కార్మికులు గానూ,
కర్మాగారాలలో బాల కార్మికులు గానూ ,
ఇటుకల తయారీలో బాల కార్మికులు గానూ,
బడిలో చదువుకునే వయసున్న బాలలు,
బడిని మానేసి పనిలో చేరిన బాలలు,
బాలకార్మికులు గా మారుతున్నారు,
రకరకాల కర్మాగారాలలో చేరుతున్నారు,
బండ చాకిరిలు చేస్తూ బందీలౌతున్నారు,
అందమైన బాల్యాన్ని బుగ్గిపాలు చేస్తున్నారు,
రెక్కలే ముదరని లేలేత వయసులో..
చక్కగా చదువులు నేర్చుకునేటి వయసులో..
సరదాగా ఆటలు ఆడేటి బాల్యములో..
చూసేవాళ్ళు లేక అనాధలౌతున్నారు,
పేదరికం కోరల్లో చిక్కి నలగబడుతున్నారు,
బడిమాని బాల కార్మికులగా మారుతున్నారు,
బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలంటే..
బాలలందరూ బడిలో చేరేలా చేయాలంటే..
వారికి ఉన్న కష్ట,సుఖాలను తెలుసుకోవాలి,
శాశ్వతమైన పరిష్కారాలను అన్వేషించాలి,
అందరూ బడిలో చేరేలా కార్యాచరణ చేయాలి,
అందరికీ చక్కనైన విద్యను అందించగలగాలి,
జానులైన భావి భారత పౌరులను అందించాలి..!!

**యం.తారాసింగ్ ,**
**నాగర్ కర్నూల్.**

## ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఆన్లైన్ పాఠాలు అందేనా?



ప్రతీ సంవత్సరం జూన్ నెలలో స్కూళ్లు కాలేజీలు ప్రారంభమయ్యేవి, కానీ ఈ సంవత్సరం కరోనా సెకండ్ వేవ్ కారణంగా స్కూళ్ల పునః ప్రారంభం ఆలస్యం అయ్యేట్లు ఉంది. గత విద్యాసంవత్సరం కూడా ఆరంభంలో ఆరు నెలల పాటు పాఠశాలలు తెరచుకోలేదు. చివర మరో నెల రోజులు ముందుగానే మూతపడ్డాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కూడా కొవిడ్ రెండో దశ కొనసాగుతోంది. మళ్ళీ స్కూళ్లు ఎప్పుడు పునః ప్రారంభం అవుతాయన్న విషయాన్ని కచ్చితంగా చెప్పలేకపోతున్నారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పిల్లలకు ఆన్‌లైన్ పాఠాలు బోధించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. అందులో భాగంగా విద్యార్థుల దగ్గరున్న ఉపకరణాలు ఏమిటో తెలుసుకోవడానికి సాంకేతిక సర్వే చేపడుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నిరకాల ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ బాధ్యత ప్రభుత్వం ఉపాధ్యాయుల మీద ఉంచింది. విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు ఫోన్లు చేసి వివరాలు సేకరిస్తున్నారు. కొవిడ్ ఉధృతి నేపథ్యంలో ఈ ఏడాది మార్చి నెలాఖరులో పాఠశాలలన్నీ మూత పడ్డాయి. ప్రైవేటు పాఠశాలలు తమ విద్యార్థులకు కొంతమేర ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రం ఆన్‌లైన్ బోధన లభించలేదు. అయితే త్వరలో వొంుద్ లంుకానంున్న విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా ఆన్‌లైన్ పాఠాలు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెల్‌ఫోన్, కంప్యూటర్, టీవీ, రేడియో వంటి మాధ్యమాల ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గతంలో కూడా ఇదే విధంగా సమాచారాన్ని సేకరించారు, కానీ అనుకున్న స్థాయిలో విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా విద్యను అందించలేక పోయింది. సప్తగిరి దూరదర్శన్ ఛానల్ ద్వారా వీడియో లెసన్స్, యూ ట్యూబ్ చానెల్స్ ద్వారా పాఠాలు కొంత వరకు విద్యను అందించ గలిగారు. ప్రస్తుతం సర్వే కోసం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేస్తున్నారు. ఉపకరణాలు ఏమేమి ఉన్నాయో తెలుసుకుంటున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ స్కూళ్ళలో చదివే విద్యార్థులకు ఆన్లైన్ విద్యను అందించడంలో అనేక సమస్యలు ఉన్నాయి. అవి ఏమిటంటే? అందుబాటులో కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లు, స్మార్ట్ టివి లాంటి సౌకర్యాలు లేకపోవడం, ఉన్నా సరయిన డేటా కనెక్షన్స్ లేకపోవడం మొదలయినవి. తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్లున్నా, పాఠాలు మొదలుపెట్టే సమయానికి తల్లి దండ్రులు ఫోన్ తీసుకుని బయటికి పోవడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులకు సొంత ఫోన్లు లేకుండా స్మార్ట్ ఫోన్ ద్వారా విద్యా బోధన ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇంట్లో ఉండేది ఒకటే సెల్‌ఫోన్ అయినపుడు అది పిల్లలకు ఇస్తే తల్లిదండ్రుల అవసరాల మాటేమిటి అనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. విద్యార్థుల ఇళ్లలో టీవీ ఉన్నప్పటికి పాఠాలు వచ్చే దూరదర్శన్ ఛానల్ రాని పరిస్తితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లలున్నప్పుడు ఒకరికి ఫోన్ ఇస్తే మరొకరి సంగతేంటి ఇటువంటి సమస్యలు కూడా ఉన్నాయి. రెండు ఫోన్లు కొని వాటికి ఇంటర్నెట్ వేయించే స్తోమత చాలా మందికి లేదు. గత సంవత్సరం కూడా దూరదర్శన్ ద్వారా పాఠాలు చెప్పినప్పిటికీ, విద్యార్థులు చూసి వదిలేయడం తప్ప వాటిని నేర్చుకోవడం లేదన్నది తల్లిదండ్రుల అభిప్రాయం, ఏదైనా సందేహం ఉంటే తిరిగి అడిగే అవకాశం లేదని, అందుకే ఆన్‌లైన్ తరగతులంటే పెద్దగా ఆసక్తి ఉండడం లేదని తల్లిదండ్రులు అభిప్రాయ పడుతున్నారు. విద్యార్థికి లేదా కుటుంబ సభ్యులకు సెల్‌ఫోన్ ఉందా? ఉంటే రెండు గంటల పాటు ఆ ఫోను వాడుకునే పరిస్థితి ఉందా? విద్యార్థి తల్లిదండ్రుల వద్ద ఫోను ఉందా? ఇంటర్నెట్ సదుపాయం ఉందా? విద్యార్థుల వద్ద ఎలాంటి ఫోన్లు లేవా? బేసిక్ ఫోను మాత్రమే ఉందా? విద్యార్థి విద్యావసరాలకు టీవీ వినియోగించుకునే అవకాశం ఉందా? ఇంటిలో రేడియో అందుబాటులో ఉందా? ఉంటే ఎఫ్ఎం రేడియోనా? సాధారణ రేడియోనా? పంచాయతీ, కమ్యునిటీ రేడియో వినియోగిస్తున్నారా? వంటి విషయాలను తెలుసుకుని సంబంధిత సమాచారాన్ని సేకరించి విద్యాశాఖకు ఆన్లైన్లో పంపుతున్నారు. సమాచార సేకరణకు ప్రస్తుతం ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోంది. త్వరగా ప్రతీ విద్యార్థికి అందుబాటులో వుండే ప్రత్యామ్నాయ విద్యా విధానం ద్వారా ప్రభుత్వం అందించాలి. ఇప్పటికే ప్రైవేట్ విద్యా సంస్థలు ఆన్లైన్ క్లాసులు ప్రారంభించి పాఠాలు చెబుతున్నారు. కాబట్టి ప్రభుత్వ స్కూళ్ళలో చదివే విద్యార్థులకు కూడా ఆన్లైన్ ద్వారా విద్య అందించే విధంగా చూడాలి. ఈ విద్యా సంవత్సరం ఆలస్యంగా మొదలయ్యే అవకాశం ఉంది కాబట్టి విద్యార్థుల వద్ద ఆన్‌లైన్ తరగతుల నిర్వహణకు అవసరమయ్యే సాంకేతిక ఉపకరాణాలు ఉన్నాయా? లేవా? అనే వివరాలు కనుక్కోమని రాష్ట్ర అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని, ఉపాధ్యాయుల ద్వారా వివరాలు సేకరిస్తున్నామని, ఆన్‌లైన్ తరగతుల నిర్వహణ గురించి ఇంకా స్పష్టత రాలేదని జిల్లా స్థాయి అధికారులు అంటున్నారు. కాబట్టి విద్యా సంవత్సరం నందు సమయం వృధా కాకుండా ప్రత్యామ్నాయ విద్యా మార్గాలు ద్వారా పిల్లలకు విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

**– వాసిలి సురేష్**
**9494615360**

# 11 సార్లు ఢిల్లీ వెళ్లినా... మిత్రుడు..కాదు శత్రువు కాదు

గుంటూరు, జూన్ 12, :సంపూర్ణ అధికారం అనుభవించడం ప్రజాస్వామ్య దేశంలో ఎవరికైనా ఆసాధ్యమే. ఇక్కడ ఒకరిని మించి మరొకరు ఉంటారు. ఏపీకి సీఎం అయినా ఢిల్లీ రాజకీయాలను ఒడిసిపట్టకపోతే చిక్కులూ చికాకులూ ఎదురవుతూనే ఉంటాయి. ఎన్టీయార్ నాడు ఇందిరాగాంధీని ఓడించాను అనుకున్నారు. ఉమ్మడి ఏపీలో సీఎం అయ్యారు, ఆ మీదటనే అసలైన కష్టాలు ఆయనకు మొదలయ్యాయి. ఏ పని కావాలన్నా ఢిల్లీ పెట్టే అడ్డంకులు, ఆటంకాలతో విసిగిన ఎన్టీయార్ భారతదేశం పార్టీ అనేశారు. ఆయన ఆ పార్టీ పెట్టలేదు కానీ నేషనల్ ఫ్రంట్ రూపేణా అందరికీ ఒక చోటకు చేర్చి దేశంలో కాంగ్రేసేతర కూటమి అధికారంలోకి రావడానికి కారణం అయ్యారు. చంద్రబాబు తీరు చూస్తే ఆయన ఢిల్లీ రాజకీయాలను బాగా ఔపోసన పట్టేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో దేవేగౌడ, గుజ్రాల్ లని ప్రధానులను చేశారు. బీజేపీ వాజ్ పేయికి మద్దతు ఇచ్చి ఏపీలో తన పాలన చల్లగా సాగేలా చూసుకున్నారు. ఇక 2014 నుంచి 2018 దాకా మోడీ సర్కార్ తో కూడా సావాసం చేసి బాగానే నెట్టుకువచ్చారు. జగన్ రెండేళ్ల జమానాలో మాత్రం ఢిల్లీ పాలకులను అసలు కదిలించలేక పోతున్నారు. ఆయన తన ఎంపీలతో మోడీకి పూర్తి మద్దతు ఇస్తున్నా వారు జగన్ ని లైట్ గానే తీసుకుంటున్నారు. దాంతో జగన్ కి ఢిల్లీ సహకారం ఏ రకంగానూ దక్కడంలేదు అన్న మాట ఉంది. ఇక ఎన్టీయార్ మీద ఏ రకమైన కేసులు లేవు. చంద్రబాబు వ్యవస్థలను మ్యానేజ్ చేయడంతో దిట్ట. కాబట్టి వారిద్దరూ నయానో భయానో ఢిల్లీ పాలకులను దారికి తెచ్చుకున్నారు. జగన్ పరిస్థితి అలా కాదు, ఆయన ఎంపీగా ఉండగానే ఢిల్లీ మీద పోరాటం చేసి సీబీఐ కేసులు తెచ్చుకున్నారు. అవి కాళ్ళకు పాశాలుగా మారి ఆయన్ని ముందుకు కదలనీయడంలేదు. దాంతో జగన్ గట్టిగా మాట్లాడలేరు, అలాగని మెత్తగానూ ఉండలేక పోతున్నారు. ఒక విధంగా జగన్ కి ఉన్న 28 మంది ఎంపీల మద్దతును ఆయాచితవరంగానే మోడీ సర్కార్ భావిస్తోంది తప్ప ప్రత్యుపకారం చేసేందుకు రాజకీయ బేరాలకు ఎక్కడా తావు ఇవ్వడంలేదు. చంద్రబాబు తన అయిదేళ్ల ఏలుబడిలో 29 సార్లు ఢిల్లీ వెళ్ళాలని చెప్పుకున్నారు. జగన్ రెండేళ్ళ వ్యవధిలోనే 11 సార్లు ఢిల్లీ గడప తొక్కారు. మరో మూడేళ్ళలో జగన్ బాబు రికార్డుని కూడా బద్దలు కొట్టేలా ఉన్నారు. ఇక చంద్రబాబు ప్రత్యేక హోదాకు బదులు ప్యాకేజి అన్న దాకానైనా కథను తెచ్చారు. జగన్ అది కూడా చేయడంలేదు అన్న మాట ఉంది. మరో వైపు జగన్ ని మిత్రుడిగానూ, శత్రువుగానూ కూడా బీజేపీ పెద్దలు చూడకపోవడమే రాజకీయ విషాదంగా భావించాలేమో. ఆయన ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్ళి విన్నపాలు ఇచ్చినా కూడా వాటి మీద కనీస స్పందన ఉండడంలేదు. అంతెందుకు తనను ధిక్కరించి ఏడాదిగా చెవిలో జోరీగ మాదిరిగా సౌండ్ చేస్తున్న రెబెల్ ఎంపీ రఘురామరాజు మీద అనర్హత వేటు వేయమని జగన్ ఎంత కోరుతున్నా బీజేపీ పెద్దలు అసలు ఖాతరు చేయడంలేదంటే ఎంత లైట్ గా తీసుకుంటున్నారో అర్థమవుతోంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఏది ఏమైనా జగన్ ప్రస్తుతం ఉన్న స్థితి బీజేపీ హైకమాండ్ కి పూర్తిగా తెలుసు కాబట్టే ఇలా చేస్తోంది అన్నదే చర్చగా ఉంది. జగన్ ఏపీని గెలిచాడు కానీ ఢిల్లీని గెలిస్తేనే నిజమైన సక్సెస్ దక్కినట్లు అన్న మాట అయితే ఉంది.

## దేవాలయ వాచ్ మెన్ కు ఆర్థిక సాయం



వేటపాలెం, జూన్ 12 (ప్రజాపాలన): మండల పరిధిలోని రావూరిపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీకనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం వాచ్ మెన్ కు దేవాలయ కమిటి సభ్యులు ఆర్ధిక సాయం అందించారు. శనివారం వాచ్ మెన్ చేవూరు శ్రీను రూ 15,000/–, అందించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటి చైర్మన్ అచ్చింశెట్టి భానుమూర్తి మాట్లాడుతూ దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీను తండ్రి చేవూరు బుల్లియ్య ఇటీవల మృతి చెందరన్నారు. అప్పుడు తక్షణ సహాయం క్రింద రూ. 6500/– అందించడం జరిగిందన్నారు. ఈ రోజు కమిటి చైర్మన్ అచ్చింశెట్టి భానుమూర్తి రూ. 5,000/–, బండ్ల బాబు రూ. 5,000/–, బాణాల మాధవరావ్ రూ. 5,000/–, సహాయంతో ఈ రోజు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ్ల తిరుమలా దేవీ, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## కొండముది గ్రామంలో ఘనంగా అమ్మవారి తిరునాళ్లు



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు మండలంలోని కొండముది గ్రామంలో శనివారం గ్రామ దేవత రణాంకమ్మ తిరునాళ్ళ ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలు పొంగళ్ల నైవేద్యాలు, మొక్కుబడులు పెద్దఎత్తున జరిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

## ప్రజల సహకారం ఎంతో అవసరం



పొన్నూరు ప్రజా పాలన ప్రతినిధి: కరోనా కేసులు తగ్గించడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్ఐ హాషిం అన్నారు. వ్యాపార సముదాయాలు, ఇతర కార్యకలాపాల సమయం రెండు గంటలు ప్రభుత్వం పెంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించుకునేలా వెసులుబాటు కల్పించింది. రెండు అంకెలు ఉన్న కరొనా కేసుల సంఖ్య సింగిల్ డిజిట్ కు చేరుకోవడంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో ఉందని ఎస్ ఐ అన్నారు. ముందు ముందు కూడా ప్రజా సహకారం పోలీసులకు ఎంతో అవసరమని చెప్పారు. కరుణ విధులు నిర్వహించడంలో పొన్నూరు పోలీసులు ఎండను సైతం లెక్కచేయక విధులు నిర్వహిస్తున్నారాన్నారు. అనవసరంగా కర్ఫ్యూ సమయంలో తిరుగుతున్న ద్విచక్ర వాహనదారులకు చలానాలు విధించి కట్టడి చేశామని అన్నారు. కరోనా వైరస్ ను నివారించేందుకు పోలీసు సిబ్బందికి అన్ని విధాల సహకరిస్తున్న ప్రజలకు, వివిధ వ్యాపార సంస్థల వారికి కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.

## చైల్డ్ హెూమ్ లో అన్నదానం:



పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి:పొన్నూరు మండలంలోని వెల్లలూరు గ్రామ సర్పంచ్ ఇక్కుర్తి మల్లికార్జున రావు పుట్టినరోజు సందర్భంగా బ్రాహ్మణ కోడూరు గ్రామంలోని చైల్డ్ హెూమ్ చిన్నారులకు శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెల్లలూరు గ్రామస్తులు సర్పంచ్ మల్లికార్జున రావు ని ఘనంగా సత్కరించారు. అనంతరం చిన్నారులతో కలసి మల్లికార్జున రావు కేక్ ని కట్ చేసి అందరికి స్వీట్స్ ని అందచేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నికైనప్పటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య , గ్రామ పెద్దలు సహకారం ఎప్పటికి మరువలేనిదని తెలిపారు. భవిష్యత్తు లో కూడా ప్రజల మెప్పు పొందేలా గ్రామ పాలన సాగిస్తానని , జిల్లాలో మోడరన్ గ్రామంగా వెల్లలూరును అభివృద్ధి బాటలో నడిపిస్తానని సర్పంచ్ మల్లికార్జున రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బండి వెంకటేశ్వర్లు , అంబటి రాఘవ, పాకనాటి వెంకటప్పయ్య, గనిపిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, బండి శివరాం, పుప్పాల శివ, బండి దుర్గ, చిల్లా ఫణి , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా కిలారి రెండేళ్ల పూర్తయిన సందర్భంగా సంబరాలు



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఎమ్మెల్యే గా ప్రమాణం చేసి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన అభిమానులు సంబరాలు చేసుకున్నారు .శనివారం 5 వ వార్డు సచివాలయం వద్ద పెద్ద గఫ్ఫారి అండ్ సన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. జై కిలారి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకుడు పెద్ద గఫ్ఫారి మాట్లాడుతూ 25 సంవత్సరాల తెదేపా పాలనను బద్దలు కొట్టి విజేతగా నిలిచిన ఘనత కిలారి రోశయ్య కే దక్కిందన్నారు. ఈ రెండేళ్లలో పొన్నూరు పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసారని కొనియాడారు. పట్టణంలో రోడ్లు ,సైడు కాల్వలు ,బస్టాండ్ ,నిడుబ్రోలు పార్కు లను ఇప్పటికే పూర్తి చేశారన్నారు. కోవిడ్ వైద్యశాలతో పాటు 95 మంది కి సదుపాయం కలిగించేలా కోవిడ్ ఖ్వారెంటైన్ సెంటర్ ను ఏర్పాటు చేసి ప్రజలకు అండగా నిలిచారన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ పార్టీని నియోజకవర్గం లో బలోపేతం చేశారన్నారు భవిషత్తులో మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జానీ బాష ,కాలేష ,సుబాని ,బాష ,గౌసి, సందాని ,జాన్ షైదా పాల్గొన్నారు

## అధికార వైయస్సార్ పార్టీ ఆగడాలతో అభి వృద్ధికి అడ్డుకట్ట మాజీ శాసన సభ్యులు శ్రీరాంరాజగో పాల్ తాతయ్య



జగ్గయ్యపేటజూన్12ప్రజాపాలన:జగ్గయ్యపేట మండ లం వేదాద్రి గ్రామంలో ఉన్నటువంటి హేమాద్రి ఫ్యాక్ట రీలో మెడికల్ ఎగ్జిక్యూటివ్ చావా సంగమేశ్వర రావు ని అధికార వైఎస్ఆర్ పార్టీకి చెందిన కొంతమంది దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో వారిని మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తా తయ్య ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు,వారిని తాతయ్య పరామర్శించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికార వైఎస్ఆర్ పార్టీ వారు ఫ్యాక్టరీ యాజమాన్యం మీద ఇటువంటి భౌతిక దాడులు చే యడం వల్ల జగ్గయ్యపేట చుట్టుపక్కల కొత్త ఇండస్ట్రీ స్థాపించడం కోసం ఎవరు కూడా ఉత్సాహం చూపార ని ,దానివల్ల యువత ఉపాధి కోల్పోతుందని, ఇకనై నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు ఇటువంటి దాడు లు చేయకుండా ఉండాలని లేనిచో జగ్గయ్యపేట ప్రాం తం అభివృద్ధి కోల్పోయి మరొక పులివెందుల లాగా తయారు అవుతుందని తెలిపారు.

## పేదలకు అన్నదానం చేయటం సంతోషం



నరసరావుపేట, జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: పేదలకు అన్నదానం చేయటం సంతోషం గా ఉందని వైస్సార్సీపీ నాయకులు మంగపతి రెడ్డి అన్నారు. శనివారం స్థానిక నరసరావుపేటలో పేదలకి భోజనం పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర నాయకులు మంగపతి రెడ్డి మాట్లాడుతూ పేదలకి అన్నదానం చేయటం చాలా మంచి విషయం వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు మేక శ్రీనివాస్ రెడ్డి గత ముప్పై తొమ్మిది రోజులుగా అనాధలకు యాచకులకు వృద్ధులకు భోజనం పంపించడం జరుగుతుంది అన్నారు. స్వచ్ఛమైన మనసుకి ధన్యవాదాలు పేదల ని గుర్తించి భోజనం పంచడం అనేది చాలా గొప్ప విషయం ఈ కరోనా కష్టకాలంలో పేదలకి భోజనం దొరకటం చాలా ఇబ్బంది కరం ఇటువంటి సమయంలో భోజనం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నా వంతు సహాయంగా నేను ఒక పది రోజులు భోజనం పంపిణీ చేయడానికి సహకరిస్తాను మాకు స్ఫూర్తి మేక శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా ఈ 39 రోజులు వెంకట్ కోటిరెడ్డి చాలా కష్టపడి అందరినీ వెతికి వెతికి భోజనం ఇవ్వడం చాలా అభినందిస్తున్న వాళ్ళిద్దరినీ ఇంకా ఎవరైనా భోజన పంపిణీ చేయడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నావా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కోర్ట్ పి పి బాల హనుమంత్ రెడ్డి , వనిపెంట కోటిరెడ్డి, వెంకట్, రామచంద్రారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు సాగుదారు హక్కుపత్రాలు



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: భూ యజమానులకు నష్టం వాటిల్లకుండా కౌలు రైతులకు (వాస్తవ సాగుదారులు) పంట సాగుదారు హక్కు పత్రాల (సీసీఆర్సీ)ను జారీ చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టిన సర్కారు ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించనుంది. రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) వద్ద సీసీఆర్సీ మేళాలను నిర్వహిస్తోంది. పంట సాగుదారు హక్కు పత్రాల (సీసీఆర్సీ) చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత పొన్నూరు సబ్ డివిజన్ లో గత సంవత్సరములో 3577 మందికి సీసీఆర్సీలు జారీ చేయగా, 2021%––%22 వ్యవసాయ సీజన్‌కు సంబంధించి కొత్తగా మరో 18749 మందికి వాటిని జారీ చేయాలని నిర్ణయించ్చినట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు పొన్నూరు, సి. హెచ్. తిరుమల దేవి తెలిపారు. వీరందరికీ నిబంధనల ప్రకారం రైతు భరోసా, రాయితీపై విత్తనాలు, పంట రుణాలు, సున్నా వడ్డీ రాయితీ, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా, కనీస మద్దతు ధర వంటి ప్రయోజనాలను వర్తింపచేయనుందని పేర్కొన్నారు. శనివారం పొన్నూరు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండలాల వారీగా లబ్ధిదారులు ప్రయోజనాలు గురించి వివరించారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండలాల వారీగా సీ సీ ఆర్ సీ ల జారీ లక్షయాలను తెలియజేసారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

సత్తెనపల్లి,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: పిడుగురాళ్ల రోడ్ ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటర్ పై వెళ్తున్న ఇద్దరు మహిళలను వెనుక నుండి వస్తున్న ఆటో ఢీ కొట్టింది. ప్రమాదం జరిగినా ఆటోను ఆపకుండా డ్రైవర్ వేగంగా పారిపోయాడు. గాయాలపాలైన ఇద్దరు మహిళలు సత్తెనపల్లి పట్టణంలోని 20వ వార్డుకు చెందిన వారుగా గుర్తించారు. అటుగా వస్తున్న వావిలాల ప్రజ్వలన సంస్థ సభ్యులు పారిపోతున్న ఆటోను ఫోటో తీసి క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## త్వరలో కొండమోడు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



సత్తెనపల్లి, జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం కొండమోడు గ్రామంలో సత్తెనపల్లి శాసనసభ్యులు శ్రీ అంబటి రాంబాబు గారు ఆశీస్సులతో త్వరలో కొండమోడు జంక్షన్లో మినరల్ వాటర్ ప్లాంట్ త్వరలో ప్రారంభోత్సవం జరుగుతుందని 20 లీటర్ల కాను కేవలం రెండు రూపాయలు మాత్రమే ఈ అవకాశాన్ని కొండమోడు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కొండమూడు వైఎస్ఆర్ పార్టీ నాయకులు విలేఖర్లకు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక సచివాలయ వ్యవస్థ

### గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

కంభం, జూన్12(ప్రజాపాలన ప్రతినిధి ): పలు సమస్యలతోసతమతమైపోతున్న ప్రజలకు పరిష్కార వేదిక సచివాలయ వ్యవస్థ అని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. శనివారం కంభం లోని కందులాపురం సెంటర్ లో నిర్మించనున్న సచివాలయ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాంబాబు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రయాస లేకుండా సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి ఎంతో మేలుచేశారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తుల నిరసన



కొమరోలు,జూన్12(ప్రజాపాలన ప్రతినిధి ): తమ గ్రామంలో గుంతలమయమైన రోడ్డును బాగుచేయాలని రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తుల నిరసన ఇది. ప్రకాశం జిల్లా కొమరోలు మండలం, నల్లకుంట గ్రామంలో శనివారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జూన్ మొదటి వారంలో రోడ్డు పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చిన అధికారులు పత్తా లేకుండా పోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై నడిచే వాహనాల కారణంగా దుమ్మూ, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు.

## మాస్కులు, గ్లౌజులు, శానిటైజర్లు, పీపీఈ కిట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్,సామినేని ఉదయభాను పంపిణీ



జగ్గయ్యపేట,జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని బాలి కల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ నందు పూర్ జెపిటి ఎన్నారై గ్రూప్వారి ఆధ్వర్యంలో మెడికల్ కిట్లు, మాస్క్ లు, గ్లౌజులు, శానిటైజర్లు, పీపీఈ కిట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సా మినేని ఉదయభాను పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని బూచవరం, వత్సవాయి, పెనుగంచిప్రో లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆక్సిజన్ కాన్సం టేటర్లను పంపిణీ చేశారు. కోవిడ్ కేర్ సెంటర్ ప్రారంభిం చిన దగ్గర నుండి కోవిడ్ కేర్ సెంటర్ లో పారిశుద్ధ్య ప నులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మిక్సీలను పంపిణీ చేశా రు.

## ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద రెండు లక్షల విలువైన చెక్కులనుప్రశాంత్ సామినేని అందజేత

జగ్గయ్యపేట, జూన్ 12, ప్రజాపాలన ప్రతినిధి: అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి రూ. వేలు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహా యనిధి కొండంత అండనిస్తోందని యువ నాయకులు ప్రశాంత్ సామినేని గారు అన్నారు. జగ్గయ్యపేట పట్ట ణానికి చెందిన ఎనిమిది మందికి రూ. రెండు లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఆయన తన నివాసంలో అందజేశారు. అనంతరం మాట్లాడు తూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధిలా మారిందని, వైసీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గా ల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని ప్రశాంత్ అన్నారు.





## ప్రధాన సెంటర్లో పడకేసిన పారిశుధ్యం

బెల్లంకొండ: (ప్రజా పాలన) మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో పారిశుద్ధ్యం పడకేసింది గత సంవత్సరం కాలం నుండి బెల్లంకొండ సెంటర్ లో పంచాయితీ పాలన అధికారి స్థానికంగా చెత్త చెదారం వేయడానికి ఆరు చోట్ల సిమెంటు వరలు ఏర్పాటు చేయడం జరిగింది అప్పటినుండి గత రెండు రోజుల వరకు స్థానిక స్థానికంగా ఉంటున్న ప్రజలు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు ఆ సిమెంటు వారలలో వేస్తూ ఉండేవారు ఆ చెత్తాచెదారాన్ని పంచాయితీ పారిశుద్ధ కార్మికులు ప్రతిరోజు తీసుకుని వెళ్లేవారు కానీ ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన వరలలో చెత్త చెదారం వేయటంతో దుర్వాసన వస్తుందని పందులు కుక్కలు చెల్లాచెదురుగా చేస్తున్నాయని అది గమనించిన ప్రస్తుత పాలకులు పంచాయితీ పాలకులు గత రెండు రోజుల క్రితం స్థానికంగా ఏర్పాటు చేసిన సిమెంటు వరలను గ్రామానికి చివర ఏర్పాటు చేయడం జరిగింది కానీ అలవాటులో పొరపాటు గా కొందరు దుకాణదారులు రోజు మాదిరిగానే వరలు లేకపోయినా ప్రధాన సెంటర్లో చెత్తాచెదారం వేయటంతో అవి గాలికి చెల్లాచెదురుగా పడటం జరుగుతుంది ఇకనైనా పంచాయితీ పాలకులు చొరవ తీసుకుని ప్రతి షాపు యజమానులకు చెత్తాచెదారాన్ని గ్రామ చివరలో ఏర్పాటుచేసిన సిమెంటు వర లలో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పట్టణంలో గుట్కా వ్యాపారస్థులపై సిఐ నాగేంద్ర కుమార్ మరియు పోలీస్ సిబ్బంది మెరుపుదాడులు



కంచికచర్లజూన్12ప్రజాపాలన:గుట్కా వ్యాపారస్థు లపై సిఐ నాగేంద్ర కుమార్ మెరుపు దాడులు నిర్వ హించి తనదైన శైలిలో గుట్కా మాఫియాను పట్టుకొని అరెస్ట్ చేయడంలో తనదైన ముద్ర వేశారు.శేఖర్ అనే వ్యాపారి వద్ద 10లక్షల రూపాయలు నిషేధిత గుట్కా స్వాధీనంచేసుకొని ఠాణాకు తరలించారు.కానీఎన్ని సార్లు దాడులు జరిపిన ఇంకా కొనసాగుతున్న గు ట్కా వ్యాపారం.పోలీసులు ఎన్ని కేసులు పెట్టిన మా రని గుట్కా వ్యాపారులు.గుట్కా వ్యాపారంలో సుల భంగా డబ్బు సంపాదించాలని నెపంతో ఈ మార్గం ఎంచుకుంటున్న గుట్కా వ్యాపారులు.సరుకును స్వా ధీనం చేసుకొని స్టేషన్ కు తరలించిన పోలీసులు.





## టైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి సామాజిక సేవలు ప్రశంసనీయం

**– బత్తుల సర్వీసు ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు**

చీరాల(ఒంగోలు) : ఆపన్నులైన వారి ఆకలిని తీరుస్తూ, తనవంతు వారికి చేయూతనుఅందిస్తూ, బత్తుల బ్రహ్మారెడ్డి పలు సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ, చేయూతను అందిస్తున్నారు. ఆకలిగాఉన్నవారికి అన్నదానం, ఇబ్బందుల్లో ఉన్న వారికి ఆర్థిక చేయూత, పేద విద్యార్థులకు విద్యాదానం, తదితర లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న , బత్తుల బ్రహ్మారెడ్డి బ్రహ్మ స్వరూపుడు అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. కరోనా కష్టకాలంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి బత్తుల సర్వీస్ ట్రస్ట్ ఏర్పాటుచేసి, ట్రస్టు ద్వారా చేపడుతున్న పలు సామాజిక సేవాకార్యక్రమాలు, ప్రజల ప్రశంశలను అందుకుంటు న్నాయి. ట్రస్ట్ అధ్యక్షునిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, వేటపాలెం మండలం కొత్తపేట గ్రామం పంచాయతీ పరిధిలోని, లక్ష్మీ శ్రీనివాస హౌసింగ్ కాలనీ కాపలాదారులు ఏడుగురికి, పారిశుద్ధ్య కార్మికులు నలుగురికి, వార్డు వాలంటీర్, కాలనీ పూజారి, ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్ మొత్తం 15 మందికి, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు .కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి, తమ సేవలను అందజేస్తున్న ,వార్డు వాలంటీర్ రామాంజనేయులు, ఏ ఎన్ ఎం విజయ కుమారి, ఆశా వర్కర్ హెప్సిబా లను అభినందించి,సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి వడలి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు సింహాద్రి యలమందా రెడ్డి, ప్రముఖ కవి బీరం సుందరరావు, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సెహ్ భాష్.. ఇంకొల్లు సీఐ అల్తాఫ్‌హుస్సేన్..

**– కరోనామహమ్మారి నియంత్రణకు వినూత్నరీతిలో ప్రజలను వేడుకుంటున్న సీఐ**
**– దండం పెడతా.. ఇంట్లోనే ఉండండయ్యా... ఇంటికి పరిమితంకావాలని విజ్ఞాపన**
**– భద్రత పాటించి క్షేమంగా ఉండండి అని ప్రజలకు అవగాహన**
**– జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ సామాజిక సేవా దృక్పథం స్ఫూర్తి**
**– మీ కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోసమైనా మారండి**
**– కరోనానియంత్రణకు తీసుకోవాల్సినజాగ్రత్తలను ప్రజలకు వివరిస్తున్నతీరు అభినందనీయం**



ఇంకొల్లు(ఒంగోలు) : ఇంకొల్లు సర్కిల్ పరిధిలో కరోనా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ అల్తాఫ్ హుసేన్ వినూత్న రీతిలో కొనసాగింపు చర్యలు తీసుకుంటున్నారు ప్రజలు పరిమిత సమయం వరకే పనులు చూసుకుని ఇళ్లకు పరిమిత మై ఉండాలని మాస్కు ధరించి సామాజిక దూరం పాటించి నిత్యావసర సరుకులు తీసుకోవాలని పేర్కొంటున్నారు కరోనా విషయంలో నిర్లక్ష్య ధోరణి పనికిరాదని కరోనా వస్తుంది తగ్గిపోతుంది నన్ను ఏం చేస్తుందని భావన తగదని ఇంటి వద్ద మీ వల్ల పెద్దలకు పిల్లలకు వస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని ఇంటికి పరిమితం కావాలని విజ్ఞాపనలు చేస్తున్నారు.

– మీ కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోసమైనా మారండి

-- కరోనానియంత్రణకు తీసుకోవాల్సినజాగ్రత్తలను ప్రజలకు వివరిస్తున్నతీరు అభినందనీయం

ఇంకొల్లు సర్కిల్ పరిధిలో కరోనా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మీ మంచి కోసమే కర్ఫ్యూ, మీ కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోసమైనా మారండి, ప్రభుత్వనిబంధనలు పాటించి, కరోనా నివారణకు సహకరించండి అని ఇంకొల్లు సి.ఐ.అల్తాఫ్‌హుస్సేన్ అన్నారు. ప్రజల సంపూర్ణ సహకారంతోనే, కరోనా మహమ్మారిని తరిమికొట్టవచ్చని, ప్రజలలో స్ఫూర్తిని నింపుతూ కరోనానియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఓపికగా, ఎంతో ఓర్పుతో సవివరంగా ప్రజలకు తెలియజేస్తూ, వాహనదారులకు సి.ఐ. వివరిస్తున్న తీరు అభినందనీయం.ప్రభుత్వం విధించిన కర్ఫ్యూ ఆంక్షలను ప్రజలు అందరూ తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ పికెట్‌లని ఆయన పరిశీలించి, రోడ్లపై తిరుగుతున్న వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వైరస్‌నివారణకు ప్రజలందరూ సహకరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, వారి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

– దండం పెడతా.. ఇంట్లోనే ఉండండయ్యా...

కరోనా మహమ్మారికి బలికావద్దు, సామాజికదూరం పాటించండి, ఎప్పటికి అప్పుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోండి, ప్రభుత్వం



ప్రకటించిన లాక్ డౌన్ నిబంధనలను పాటించండి, చల్లగా ఉండండి ఇంట్లో ఉండండి, నిర్లక్ష్యం వద్దు ప్రాణాలకే ముప్పు కుటుంబం క్షేమంగా ఉండాలంటే మీరు క్షేమంగా ఉండాలి అని, చేతులెత్తి దండంపెడతా వినిపించుకొండయ్యా అని ప్రజలని వేడుకుంటున్నారు.

– స్వయంగా మైక్‌లో ప్రచారం చేస్తున్న సి.ఐ.

ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరోనామహమ్మారి నియంత్రణకు ప్రభుత్వానికి సహకరించండి,నిర్లక్ష్యాన్ని వీడి ఇంటికే పరిమితం కండి,అత్యవసరం అయితే తప్ప బయటికిరాకండి అని స్వయంగా మైక్‌లో ప్రచారం చేస్తున్నారు.పరిస్థితి రోజురోజుకీ ప్రమాదకరంగా మారుతుంది, కరోనా పాజిటివ్ కేసులు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి, మీ కుటుంబసభ్యుల క్షేమంకోసం,మీ పిల్లల క్షేమంకోసం,మీతో ఆప్యాయంగా ఉండే మీ సన్నిహితుల క్షేమం కోసం మీరు క్షేమంగాఉండండి అని ప్రజలకు వివరిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించి,కరోనా మహమ్మారిని దరిచేరనీయకుండా, మీరు భద్రత పాటించి, క్షేమంగాఉండండి అని ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటికి పరిమితం కావాలని విజ్ఞాపనలు చేస్తున్నారు.

– ప్రజల సహకారంతోనే కరోనా మహమ్మారిని నియంత్రించగలం

నెలలకొద్ది కరోనా లాక్డౌన్ విధించుట వలన, ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడ్డారు. ప్రజలు ఇబ్బందులు గమనించిన ప్రభుత్వం, సానుకూలంగా స్పందించి కొంత సడలింపు ఇవ్వడం జరిగింది.ప్రజా సంక్షేమమే ప్రభుత్వం కోరేది, అందుకే ప్రభుత్వం పేర్కొన్న కరోనా నిబంధనలను పాటిస్తూ, ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉంది.కానీ కొందరు ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల సహకారంతోనే కరోనా మహమ్మారిని నియంత్రించటం సాధ్యపడుతుంది.ఏదైనా తేడా వస్తే ప్రాణాలను హరిస్తుంది అన్న విషయాన్ని మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. కేవలం ప్రజా సంక్షేమం కోరి ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో మాత్రమే, ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. పూర్తిస్థాయిలో కరోనా మహమ్మారి నియంత్రణ కాలేదు,కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

## భగవంతుని ప్రతిరూపం రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ పాత్రికేయులు బట్టామోహనరావు

**– బట్టా మోహనరావు, పుష్పవల్లి ఛారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలు ప్రశంసనీయం**
**– ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులకు నిత్యావసర వస్తువుల పంపిణీ**
**– బట్టా మోహనరావు, పుష్పవల్లి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు**
**– పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న బట్టా మోహనరావు**
**– నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రతి మంగళ, శనివారాలు పేదలకు అన్నదానం**





చీరాల(ఒంగోలు) : పేద విద్యార్థులకు విద్యాదానం,ఆకలిగా ఉన్నవారికి అన్నదానం, ఇబ్బందుల్లో ఉన్న వారికి ఆర్థిక చేయూత, తదితర లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న , భగవంతుని ప్రతిరూపం బట్టామోహనరావు, అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. బట్టా మోహనరావు,పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి, కరోనా కష్టకాలంలో రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ పాత్రికేయులు బట్టా మోహనరావు, ట్రస్టు ద్వారా చేపడుతున్న పలు సామాజిక సేవాకార్యక్రమాలు, ప్రజల ప్రశంశలను అందుకుంటున్నాయి. ట్రస్ట్ చైర్మన్‌గా బట్టా మోహనరావు నిర్వహిస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలలో భాగంగా, చీరాల నియోజకవర్గంలోని 50 మంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులకు, దేవాంగపురి బట్టా మోహనరావు, పుష్పవల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, నిత్యావసరాలు పంపిణీ చేశారు. మండలంలోని దేవాంగపురి పంచాయతీలో జరిగిన ఈ కార్యక్రమానికి, దేవాంగ కార్పోరేషన్ చైర్మన్ బీరక సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని, రూ.16వేల విలువైన నిత్యావసరాలని విలేఖరులకు అందజేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ నీతికి, నిజాయతీకి నిలువుటద్దంలా నిలిచే విలేఖరులకు, ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసరాలను అందజేయడం అభినందనీయమని, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహనరావు సేవలను కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహనరావు మాట్లాడుతూ, మానవతా ధృక్పధంతో నిత్యావసరాలను అందజేసినట్లు తెలిపారు.ప్రతి మంగళ శనివారాలు, పేదలకు అన్నదానంతోపాటు, నిరుపేద విద్యార్థులకు ఆర్థికసహాయం అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికీ పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో బట్టా మోహనరావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ పలువురి ప్రశంసలు పొందుతోంది. జాండ్రపేట శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల, వేటపాలెం పాత్రికేయులు, అన్నదాన కార్యక్రమంలో బండారు రాజేషు, వంశీ మహిళలు పాల్గొన్నారు.

## ఆవేదన చెందొద్దు..అమ్మలా అండగా ఉంటా...

**– వైకాపా.చీరాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీఎమ్మెల్యే ఆమంచికృష్ణమోహన్**
**– వ్యక్తిగత సహాయకుని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే**
**– కుటుంబ సభ్యులకు సర్దిచెప్పి, ఓదార్పు**

వేటపాలెం(ఒంగోలు) : అమ్మ లేని లోటు ఎవరూ తీర్చలేరు.. కానీ అమ్మ అంత కాకపోయినా... అమ్మలా ఆదరిస్తా....అండగా ఉంటా..... ఆవేదన చెందవద్దని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీఎమ్మెల్యే ఆమంచికృష్ణమోహన్ అన్నారు. మాతృవియోగం పొందిన తన వ్యక్తిగత కార్యదర్శి, సహాయకులు, సాబినేని రాంబాబు తల్లి సంస్మరణ సభకు హాజరై, ఆమె చిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వ్యక్తిగత కార్యదర్శి, సహాయకుడు





సాబినేని.రాంబాబును, అతని కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఓదార్చారు. రాంబాబు అతని కుటుంబ సభ్యులను ఓదార్చి, తాను అండగా ఉంటానని, ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే ఆమంచి వెంట, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చెత్త పన్ను వసూలు ప్రతిపాదన రద్దు చేయాలి

**– వినతి పత్రం ఇచ్చిన వినిపించుకోని అధికారులు**



చీరాల(ఒంగోలు) :చీరాల పట్టణంలోని ప్రతి ఇంటిలోని పనికిరాని చెత్తను, మున్సిపల్ వారు తీసుకెళ్లినందుకు, నెలకు 50 రూపాయలు వసూలు చేయాలనే నిర్ణయాన్ని మానుకోవాలని, రాష్ట్రప్రభుత్వం కొత్తగాచెత్త పన్ను వేసి,ప్రజలపై భారాలు మోపాలనే ఆలోచనను విరమించుకోవాలని చీరాల పట్టణ సిపిఐ కార్యదర్శి బత్తుల.శామ్యూల్, చీరాల నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మేడా.వెంకటరావు లు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్‌లో, జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత సంవత్సరం నుండి కరోనా వైరస్ తో లడ్డూలు ప్రకటించి పనులు లేక, పెట్రోల్ డీజిల్ రేట్లు విపరీతంగా పెంచడం, నిత్యావసర వస్తువుల ధరలు, రవాణా చార్జీలు పెరగటం, తదితర కారణాలు మోయలేక పేద ప్రజలు అల్లాడుతుంటే, నీటి పన్ను, ఇంటిపన్ను, కొత్తగా ప్రజలపై చెత్త పన్ను వేసి, వారి జీవితాలను అల్లకల్లోలం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం అత్యంత దారుణమని వారు అన్నారు. ఇదే విషయమై సామరస్యంగా అధికారులకు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఇబ్బంది పెట్టడం పంటి, దుర్మార్గపు చర్యలను విరమించుకోని పక్షంలో, ఆందోళన తీవ్రతరం చేసి, ఉద్యమాలు, పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మెరుగైన వసతులను అందుబాటులోకి తెచ్చేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తా- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్





యర్రగొండపాలెం(ఒంగోలు) : ప్రజల ఆకాంక్షలు, అవసరాలను గుర్తించి, వారికి మెరుగైన వసతులను అందుబాటులోకి తెచ్చేలా, శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. ఎర్రగొండపాలెంలో పంచాయతీ కార్యాలయానికి ఎదురుగా 80 సెంట్ల విస్తీర్ణంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించబోయే ఏపీఎస్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరికీ అందుబాటులో బస్టాండు ఉండాలన్నది ఈ ప్రాంత ప్రజల నాలుగు దశాబ్దాల కల అని, అది నేడు సాకారం అవుతోందని అన్నారు. మార్కాపురం డిపో నుంచి 98 బస్సు సర్వీసులు ఎర్రగొండపాలెం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్తున్నా, అవి నిలపడానికి ఇప్పటివరకూ నిర్దిష్ట స్థలం లేకపోవడంతో, ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ సమస్యలన్నీ ప్రస్తుతం నాలుగు ప్లాట్ ఫారాలతో 'జీ1' స్థాయిలో నిర్మించే, ఈ బస్టాండ్ వల్ల తొలగిపోనున్నాయని మంత్రి వివరించారు. టాయిలెట్లు, షాపింగ్ కాంప్లెక్స్, చుట్టూ ప్రహరీ గోడతో, ఈ ప్రాంతానికే తలమానికంగా ఈబస్టాండును నిర్మిస్తామని ప్రకటించారు. ఇక్కడి నుంచి చెన్నై, విశాఖపట్నం, విజయవాడ, కడపలకు, త్వరలోనే సూపర్‌లగ్జరీ, ఇంద్ర బస్సు సర్వీసులను కూడా ప్రారంభిస్తామని తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు ఇక్కడి నుంచి హైదరాబాద్ కు ఒక బస్సు సర్వీసును ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. కరోనా వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా కృషి చేస్తానని మంత్రి సురేష్ స్పష్టం చేశారు. ఎర్రగొండపాలెంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో సుమారు రూ. 25 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి, దోర్నాల లో సుమారు రూ. 45 కోట్లతో నిర్మిస్తున్న గిరిజనుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా త్వరలోనే పూర్తయ్యేలా చూస్తామన్నారు. దోర్నాల వి.హెచ్.సి.ని మాతా శిశు వైద్యశాలగా మారుస్తామని చెప్పారు. ఎర్రగొండపాలెంలో టిటిడి కళ్యాణ మండపం, రైతు బజారు కూడా ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సురేష్ ప్రకటించారు. క్షేత్రస్థాయిలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. కరోనా తీవ్రత తగ్గిన తరువాత రోజూ ఉదయం 6 గంటలకు డ్రైనేజీలు, వీధుల్లోనే పారిశుద్ధ్యాన్ని ఆకస్మికంగా తనిఖీచేసే కార్యక్రమాలుకూడా చేపడతామని చెప్పారు.

- కరోనా నియంత్రణకు అన్ని చర్యలు- ఆదివారం ఆనందయ్య నాటుమందు పంపిణీ

కరోనా నియంత్రణకు ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటోందని మంత్రి సురేష్ తెలిపారు. ప్రజలు కూడా స్వీయనియంత్రణ పాటించి, కోవిడ్ వ్యాప్తిని కట్టడి చేయడంలో, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. ఆనందయ్య నాటుమందును, ఆదివారం ఉదయం8 గంటల నుంచి స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో, పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించారు. విశ్వాసం ఉన్నవాళ్లు ఈ మందు తీసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ మందుపంపిణీలో ఎలాంటిఆటంకాలు తలెత్తకుండా పోలీసులు, పంచాయతీసిబ్బంది సమన్వయంతో విధులునిర్వహించాలని ఆయన ఆదేశించారు.

ఆర్డిఓ శేషి రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ బస్టాండ్ నిర్మించేలా కేవలం 20 రోజుల్లోనే ఈ స్థలానికి క్లియరెన్స్ వచ్చేలా మంత్రి సురేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో రెవెన్యూ యంత్రాంగం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి సాయి కుమార్, తహసిల్దార్ వీరయ్య, మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్, ఆర్టీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫయాజ్ అహ్మద్, సర్పంచ్ రమావత్ అరుణా భాయి, ఏఎంసీ చైర్మన్ మూర్తిరెడ్డి, స్థానిక నేతలు కిరణ్ గౌడ్, విజయ కిరణ్ గౌడ్, విజయ భాస్కర్, బాల గురవయ్య, ఓబుల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గురు, సుబ్బారావు, జబిల్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- సేవాగుణంతో ముందుకు రావాలి

కోవిడ్ బాధితులను ఆదుకునేలా చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సేవాగుణంతో ముందుకు రావడం అభినందనీయమని మంత్రి సురేష్ కొనియాడారు. ఈ సంస్థ సుమారు రూ. 5.5 లక్షల విలువైన ఔషధాలు, ఇతర వైద్య పరికరాలను మంత్రి చేతుల మీదగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి శనివారం అందించింది. కోవిడ్ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నా స్వచ్ఛంద సంస్థలు, దాతలు కూడా ముందుకు వచ్చి ఈ విషయంలో ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని మంత్రి కోరారు. అసిస్ట్ డి.డి.రామారావు మాట్లాడుతూ ప్రభుత్వానికి తమ శక్తి మేరకు సహాయం చేయడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ ప్రతినిధులు, ఇతర అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.





## కరోనా రోగులకు గుండె ధైర్యాన్నిచ్చిన ఏకైకవర్ధమాన రాజకీయనేత మాగుంట రాఘవరెడ్డి

**- వైద్యశాలలను సందర్శించిన యువనేత మాగుంట రాఘవరెడ్డి**

**- మార్కాపురం,దర్శి, యర్రగొండపాలెం,కనిగిరి,గిద్దలూరు నియోజకవర్గాలలో పర్యటన**

ఒంగోలు : కరోనా థర్డ్‌వేవ్ వస్తుందని శాస్త్రవేత్తలుహెచ్చరికలతో...థర్డ్‌వేవ్ ముప్పునుండి వైద్య సిబ్బందిని మరియు ప్రజలను చైతన్య పరచి,కరోనా మహమ్మారి బారిన పడకుండా చేయాలనే ఆలోచనతో, కరోనా థర్డ్ వేవ్ ముందు జాగ్రత్తలలో భాగంగా, మాగుంట రాఘవ రెడ్డి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలోని దర్శి,గిద్దలూరు,కనిగిరి,మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాలలోని, కోవిడ్ కేర్ సెంటర్లను,ప్రభుత్వ వైద్యశాలలను సందర్శించారు.కోవిడ్ బాధితులను కలిసిన యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి , అక్కడి వైద్యులతో మాట్లాడి,ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాక్సిన్ అందరూ వేసుకునేలా చైతన్య పరచాలన్నారు.కోవిడ్ సెంటర్లలో చికిత్స పొందుతున్న కరోనారోగులకు కావాల్సిన అన్నిరకాలసదుపాయాలు అందుతున్నాయా? లేదా? అని స్వయంగా కరోనా రోగుల దగ్గరకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు, సమస్యలు, అందుతున్న సదుపాయాలు,ఇంకా ఏ విధమైన అవసరమైనా, నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, కరోనా రోగులకు ధైర్యంతో కూడిన భరోసా అందించారు.కరోనా రోగులకు ఇంకా అవసరమైన సదుపాయాలు అందించేందుకు, మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, సంబంధిత అధికారులకు తెలిపారు. అలాగే కరోనా థర్డ్ వేవ్ హెచ్చరికల నేపథ్యంలో అందుకు కావాల్సిన ముందస్తుజాగ్రత్తలు తీసుకోవాలని, అందుకనుగుణంగా అవసరమైన సదుపాయాలుఏర్పాటుకు, మాగుంటకుటుంబం సహాయసహకారాలు ఎప్పుడూఉంటాయని మాగుంట రాఘవరెడ్డి వారికి హామీ ఇచ్చారు.


# డిజిటల్ ఎకానమీ ఆశలు గల్లంతేనా

దేశంలో ప్రజలకు , ప్రభుత్వానికి మధ్య టామ్ అండ్ జెర్రీ గేమ్ నడుస్తోంది. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని ప్రజలు పెద్దగా విశ్వసించడం లేదు. వారు అందించే సాయం పూర్తిగా తమకు దక్కుతుందనీ భావించడం లేదు. పేద వర్గాల సంగతి పక్కన పెడితే మధ్యతరగతి ప్రజలు తమ ఏర్పాట్లు తాము చేసుకుంటున్నారు. గడచిన ఏడాది కాలంగా నగదు చెలామణి విపరీతంగా పెరిగినట్లు రిజర్వ్ బ్యాంకు అధ్యయనం వెల్లడిస్తోంది. బ్యాంకుల నుంచి తీసి మరీ ప్రజలు సొమ్మును ఇళ్లల్లో దాచుకుంటున్నారు. అదే సమయంలో ఆన్ లైన్ క్రయవిక్రయాలూ పెరిగాయి. ప్రజలు ఎంత జాగ్రత్తలు పాటిస్తున్నా, ప్రభుత్వాలు మాత్రం తమ వంతు పన్నుల రూపంలో యథేచ్ఛగా వడ్డనలు కొనసాగిస్తున్నాయి. అయితే విచిత్రమైన విషయం ఏమిటంటే కొనుగోళ్లకు కాకుండా ప్రజలు నగదును ముందు జాగ్రత్త గా ఇళ్లల్లో పెద్దమొత్తాల్లో ఉంచుకోవడం విశేషం. లాక్ డౌన్ లు, బ్యాంకుల పనివేళల్లో మార్పులు, వైద్యానికి ఆసుపత్రులు క్యాష్ డిమాండ్ చేయడం వంటి రకరకాల కారణాలతో క్యాష్ నిల్వలు ఇళ్లల్లో పెరుగుతున్నాయి. అయినప్పటికీ చాలా జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నారు. చెల్లింపులు ఆన్ లైన్ లో చేస్తూ తమ వద్ద ఉన్న డబ్బును భద్రంగా చూసుకుంటున్నారు. ప్రభుత్వ పన్నుల ఆదాయానికి ఢోకా ఉండటం లేదు.ఇంతటి తీవ్రమైన పరిస్థితిలో భారత్ ఎలా తట్టుకుంటోందనేది ప్రపంచ దేశాలకు అర్థం కావడం లేదు. ప్రపంచంలోని పెద్ద ఆర్థిక వ్యవస్థలన్నీ తలకిందులై పోయాయి. అక్కడ ప్రజలకు ప్రభుత్వాలే నేరుగా డబ్బులు చెల్లిస్తున్నా ఇంకా కుదుట పడలేదు. భారత్ లో ప్రభుత్వం నుంచి ప్రజలకు అందిన సాయం తూతూ మంత్రమే. అయినా దేశంలో అరాచక పరిస్థితులు ఏర్పడలేదు. దీనికి ప్రజల గొప్పతనమే కారణం. అమెరికా వంటి దేశంలో సబ్ ప్రైమ్ సంక్షోభం వంటివి ఏర్పడినప్పుడూ , ప్రపంచంలో ఆర్థిక మందగమనం వచ్చినప్పుడు సైతం భారత్ తనను తాను సంభాళించుకోగలిగింది. ప్రజల్లో ఉండే పొదుపు, ఇంకా పాశ్చాత్య దేశాల తరహాలో అప్పు చేసి పప్పు కూడు తరహా కన్స్యూమరిజం పెరగకపోవడమే ఇందుకు కారణం. ఆర్థిక వ్యవస్థను పెంచాలి. పన్నులు రాబట్టుకోవాలనే యావలో ప్రభుత్వమే ఒక రకంగా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు చూస్తోంది. కన్స్యూమరిజం పెంచేందుకు తనవంతు ప్రయత్నిస్తోంది. కానీ ప్రజల్లో మధ్యతరగతి వర్గాలు కుటుంబాలు కుప్పకూలిపోకుండా తీసుకుంటున్న ముందస్తు పొదుపుతో విపత్కర సమయాల్లో బయటపడుతున్నారు. ప్రభుత్వాలను పోషించే ప్రజలు ఈ పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఖజానాను నింపుతున్నారు. పొదుపు సొమ్ముతో కుటుంబాలను గడుపుకుంటున్నా పన్నుల భారం మాత్రం తగ్గలేదు. నెలవారీ జీఎస్టీ పన్నుల వసూళ్లు దేశవ్యాప్తంగా లక్ష కోట్ల రూపాయలు యథావిధిగా వసూలు అవుతున్నాయి. ఇందులో ఎటువంటి మినహాయింపులు లేకుండా , మొహమాటాలకు పోకుండా ప్రభుత్వాలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. అదే విధంగా అధిక పన్నుల ద్వారాపెట్రోలియం ఉత్పత్తుల అమ్మకాల రూపంలోనూ, మద్యం అమ్మకాల రూపంలోనూ నెలవారీ మరో లక్ష కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాలకు చేరుతున్నాయి. నిన్నామొన్నటివరకూ వాక్సిన్ల వంటి అత్యవసర విషయాలపైనా కేంద్రం, రాష్ట్రాలు తగవులాడుకున్నాయి. ప్రజల పన్నులతో తిరిగి వారికి సేవలందించేందుకే కొట్టాడుకున్నాయి. అమెరికా వంటి పెట్టుబడి దారీ దేశంలోనూ ఈ రకమైన దురవస్థ లేదు. ప్రజల మీద ఆధారపడి బతుకుతున్న ప్రభుత్వ యంత్రాంగాలు తామేదో ధర్మానికి చేస్తున్నామనే భ్రమలో ఉండటము, తమ దయాదాక్షిణ్యాలపైనే ప్రజలు ఆధారపడ్డారనుకోవడం విచిత్రం. 2016లో నోట్ల రద్దు తర్వాత ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చింది. ప్రభుత్వ ఆర్థిక నిర్ణయాల పట్ల విశ్వాసం కోల్పోయారు. బ్లాక్ మనీ బయటికి వస్తుంది. ఆన్ లైన్ చెల్లింపులు పెరిగి, డిజిటల్ ఎకానమీ పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ రివర్స్ గేర్ లో సాగుతోంది. 2016లో నోట్ల రద్దు సమయానికి దాదాపు 20 లక్షల కోట్ల రూపాయల మేరకు నగదు చెలామణిలో ఉంది. కానీ తాజా అంచనాల ప్రకారం ఇది 30 లక్షల కోట్ల రూపాయల దరిదాపులకు చేరుకుంది. మొత్తం దేశ స్థూల జాతీయోత్పత్తిలో నగదు చెలామణి రికార్డు స్థాయిలో పదిహేను శాతం వరకూ విస్తరించింది. నోట్ల రద్దు సమయానికి ఇది 12 శాతం మాత్రమే ఉండేది. ఆన్ లైన్ చెల్లింపులు 50శాతం మేరకు పెరిగినప్పటికీ ప్రజలు డబ్బు నిల్వలను కూడా పెంచుకుంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల తమకు ఇబ్బంది రాకుండా చేసుకునేందుకే ముందుజాగ్రత్తగానే ఇలా చేస్తున్నారని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. బ్లాక్ మనీ తగ్గిపోతుంది. ఇక దేశం మొత్తం డిజిటల్ ఎకానమీ విస్తరిస్తుందని ప్రభుత్వం పెట్టుకున్న భ్రమలు పటాపంచలైపోయాయి.

# ఏళ్ల పాటు నిరీక్షణే కలిసొచ్చింది

విజయవాడ, జూన్ 12, :తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గతంలోనూ పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్నారు. అయితే అప్పుడు లేని ఫ్రస్టేషన్ చంద్రబాబు లో ఇప్పుడు స్పష్టంగా కన్పిస్తుంది. చంద్రబాబు అధికారాన్ని కోల్పోవడం కొత్తేమీ కాదు. 2004 నుంచి 2014 వరకూ దాదాపు పదేళ్ల పాటు ఆయన ప్రతిపక్షనేతగానే వ్యవహరించారు. అప్పుడు ఎప్పుడూ సంయమనం కోల్పోలేదు. అప్పట్లో అధికార పక్షం మీద విమర్శలు చేసినా ఆయన తన అనుభవాన్ని ఉపయోగిస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రయత్నించారు. 2004 లో అధికారం కోల్పోయిన తర్వాత చంద్రబాబు అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలే చేశారు. జలయజ్ఞాన్ని ధన యజ్ఞంగా అభివర్ణిస్తూ ప్రజల్లోకి వెళ్లారు. అయితే అప్పుడు కూడా వైఎస్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో వైఎస్ జనంలోకి బాగా వెళ్లారని తెలిసినా చంద్రబాబు ఎప్పుడు ఫ్రస్టేషన్ కు గురికాలేదు. రెండోసారి వైఎస్ అధికారంలోకి వచ్చినా కూడా ఓటమిని చంద్రబాబు హుందాగా స్వీకరించారు.కానీ చంద్రబాబు ఇప్పుడు ఓటమిని అంగీకరంచడం లేదు. జగన్ చేతిలో ఓటమిని చంద్రబాబు జీర్ణించుకోలేకపోతు న్నారు. ఆయన ప్రజలనే తప్పు పడుతున్నారు. దీనికి కేవలం ఓటమి ఒక్కటే కారణం కాదు. చంద్రబాబుకు ఓటమి కొత్తేమీ కాదు. కాకుంటే వైఎస్ హయాంలోనూ, ఆయన మరణం తర్వాత కాంగ్రెస్ పాలనలో గాని చంద్రబాబు ఎటువంటి ఇబ్బందులు పడలేదు. తానే ప్రత్యామ్నాయం అన్న నమ్మకం చంద్రబాబు లో ఉండేది. దీంతో పాటు ఆర్థికంగా కూడా ఎటువంటి ఇబ్బందులు పడలేదు.ఇప్పుడు జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్నారు. చంద్రబాబు తట్టుకోలేకపోతుంది అదే. నేరుగా తనతో పాటు టీడీపీ అగ్రనేతల ఆర్థిక మూలాలను ఇప్పటికే జగన్ దెబ్బతీశారు. ఇది చంద్రబాబు ఫ్రస్టేషన్ కు కారణమంటున్నారు.


# పెరిగిన ఎరువులతో... రైతులకు మరింత భారం



గుంటూరు, జూన్ 12, :గుంటూరు జిల్లాలో ప్రస్తుతం 86 వేల టన్నుల ఎరువుల నిల్వలున్నాయి. ఈ ఏడాది ఎరువులకు ఏ మాత్రం కొరత ఉండదని అధికార యంత్రాంగం చెబుతుంది. మూడేళ్లుగా నాగార్జునసాగర్ కుడికాల్వ పరిధిలో పూర్తిస్థాయిలో సాగునీరు లేకపోవడంతో ఎరువుల వినియోగం తగ్గింది. గత ఏడాది 20-20 రకం ఎరువులు రూ. 897 కాగా ప్రస్తుతం రూ. 926 చేరింది. 14-35 రకం ఎరువు గరిష్ఠ ధర రూ. 1235 కాగా,ఈ ఏడాది రూ. 1275 చేరింది. 28-28 ధర పెరిగింది. డీఏపీ గత ఏడాది రూ. 1159 కాగా ప్రస్తుతం రూ. 1250 చేరింది. యూరియా గతంలో 50 కిలోల బస్తా ఉండేది. ప్రస్తుతం 45 కిలోలు చేసి ధర తగ్గించినట్లు చెబుతున్నారు. ఇంకా ఎరువుల ధరలు పెరగవచ్చని వ్యాపారులు కూడా చెబుతున్నారు.సాగర్ జలాశయం నుంచి పూర్తిస్థాయిలో సాగునీరు సరఫరా జరిగితే జిల్లాలో భారీ స్థాయిలో వరి సాగయ్యేది. సాగుకు నీరు అందుబాటులో లేకపోవడంతో ఎరువుల వినియోగం తగ్గింది. కేవలం పత్తి, మిర్చి రైతులు మాత్రమే వారి అవసరాల మేరకు వినియోగించుకున్నారు. మిగతా పంటలకు ఎరువులు అంతగా అవసరం లేకుండా పోయింది. కాకుంటే వాగుల కింద, చెరువుల కింద వరి సాగు చేసిన వారు ఎరువులు వినియోగించారు. బెట్ట మీద పంట కావడంతో దిగుబడులు కూడా బాగానే వచ్చాయి. ధర విషయం ఇక చెప్పాల్సిన పని లేదు. ఈ ఏడాది మిర్చి సాగు పెరుగుతుందని ఉద్యానశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. పత్తికి గులాబిరంగు పురుగు ఆశిస్తుండటంతో రైతాంగం తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ కారణంగానే మిర్చి సాగు పెరగవచ్చని భావిస్తున్నారు. మిర్చి విస్తీర్ణం పెరిగితే ఎరువుల వినియోగం పెరగనుంది. కాబట్టి ధరలు ఇంకా పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.జిల్లాలో ప్రస్తుతం 86 వేల టన్నుల ఎరువులు ఉన్నాయి. ఇంకా ఎరువుల నిల్వలు తెప్పిందామంటే ప్రస్తుతం గోదాములు ఖాళీ లేవు. వ్యవసాయ అధికారుల వద్ద ఎరువులకు సంబంధించిన నెలవారీ ప్రణాళికలు అయితే ఉన్నాయి. వాటి ప్రకారం ఎరువులు తెప్పించాలంటే జిల్లాలో ఉన్న గోదాముల్లో మొక్కజొన్న, కందులు, శనగలు ఇలాంటి నిల్వలు అన్ని ఉన్నాయని తెలిసింది. మార్క్‌ఫెడ్ అధికారులు గోదాములు ఖాళీ లేవని వ్యవసాయాధికారులకు చెబుతున్నారు. ఖరీఫ్‌కు ఇబ్బంది లేకుండా ఎరువులు అందిస్తామన్నారు. ధరల విషయమై చర్యలు తీసుకుంటామన్నారు.



# చెర్రీ.. అగ్ర దర్శకులతో వరుస సినిమాలు..!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళితో 'ఆర్.ఆర్.ఆర్' సినిమా చేస్తున్నాడు. అలానే కొరటాల శివ దర్శకత్వంలో తన తండ్రి మెగాస్టార్ చిరంజీవి తో కలిసి 'ఆచార్య' చిత్రంలో నటిస్తున్నారు.

ఈ రెండు సినిమాలూ చివరి దశకు వచ్చేశాయి. ఈ నేపథ్యంలో ఇటీవలే చరణ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ని ప్రకటించారు. దిల్ రాజు నిర్మాణంలో స్టార్ డైరెక్టర్ శంకర్ తో ఓ పాన్ ఇండియా మూవీ చేయనున్నాడు. దీని తర్వాత చెర్రీ ఫలానా దర్శకుడితో సినిమా చేయబోతున్నాడంటూ రోజుకో న్యూస్ వస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ లైనప్ మీద అతడి సన్నిహిత వర్గాలు క్లారిటీ ఇస్తున్నాయి. ట్రిపుల్ ఆర్ కంటే ముందే 'ఆచార్య' సినిమాతో చెర్రీ ఫ్యాన్స్ ని పలకరించబోతున్నాడు. ఈ క్రమంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'ఆర్.ఆర్.ఆర్' – 'ఛ%=జ%15' చిత్రాలు రానున్నాయి. ఆ తరువాత మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో చరణ్ ఓ సినిమా చేస్తాడని తెలుస్తోంది. ఇదే క్రమంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ – కొరటాల శివ లతో కూడా రామ్ చరణ్ సినిమాలు ఉంటాయని టాక్ నడుస్తోంది. అలానే ప్రశాంత్ నీల్ – పూరీ జగన్నాథ్ లతో కూడా చర్చలు జరుగుతున్నాయని ఈ మధ్య వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా ' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ వస్తుంది కాబట్టి దాన్ని కాపాడుకునే విధంగా చరణ్ లైనప్ ఉండబోతోందని అర్థం అవుతోంది. తాను నటించే ప్రతి చిత్రాన్ని కూడా తెలుగుతో పాటుగా ఇతర భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు. చెర్రీ లైనప్ పై చిరంజీవి కూడా హైపీగా ఉన్నట్లు తెలుస్తోంది.

# పవన్ తో సినిమాపై క్లారిటీ ఇచ్చిన వైరల్ అయిన నటి.!



గత కొన్ని రోజులు నుంచి టాలీవుడ్ లో టాక్ ఆఫ్ ది హిస్టోరిగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాస్ కాంబో హరీష్ శంకర్ తో ఫిల్మ్ నిలిచింది. ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రం ఈ సినిమా ఫస్ట్ లుక్ నుంచి నిన్న టైటిల్ వరకు కూడా ఓ రేంజ్ లో గాసిప్స్ వైరల్ కాగా వాటిపై దర్శకుడు సహా మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది. అయితే ఈ చిత్రం స్టార్టింగ్ లోనే ఓ టాక్ మరో స్థాయిలో వైరల్ అయ్యింది. ఈ చిత్రంలో పవన్ సరసన యంగ్ అండ్ బ్యూటిఫుల్ మళయాళ నటి మానస రాధాకృష్ణన్ నటిస్తుంది అన్న టాక్ ఓ రేంజ్ లో వైరల్ కాగా అపుడు కూడా క్లారిటీ ఇచ్చారు. అయితే ఇపుడు ఈ విషయం పైనే తాను స్పందిస్తూ మానస క్లారిటీ ఇచ్చింది. "తాను పవన్ చేస్తున్న 28వ సినిమాలో లేనని తెలియజేస్తున్నాని, కానీ నాకు పవన్ సర్ అంటే ఇష్టం అని" క్లారిటీ ఇచ్చింది. దీనితో ఈ క్లారిటీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# గీతాఆర్ట్స్ బ్యానర్ లో ప్లాప్ డైరెక్టర్ కొత్త సినిమా..!



తెలుగు చిత్రపరిశ్రమలో అటు నటుడిగా.. ఇటు దర్శకుడిగా టాలెంట్ ప్రూవ్ చేసుకొని నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నాడు రాహుల్ రవీంద్రన్. 2019లో టాలీవుడ్ కింగ్ నాగార్జునతో 'మన్మథుడు – 2' సినిమా తెరకెక్కించి ఊహించని ప్లాప్ ఖాతాలో వేసుకున్నాడు. గతంలో సూపర్ హిట్ అయినటువంటి మన్మథుడు సినిమా పేరు పెట్టేసరికి సీక్వెల్ మరో రేంజిలో ఉంటుందేమో అనుకున్నారు. కానీ మన్మథుడు సినిమా ఫ్లేవర్ కాకుండా పేరును డామేజ్ చేశారు. ఆ సినిమా నష్టాలతో పాటు ఎన్నో విమర్శలను తెచ్చిపెట్టింది. అయితే అందాల రాక్షసి సినిమాతో తెలుగుతెరకు నటుడుగా పరిచయమయ్యాడు రాహుల్. డెబ్యూ మూవీలో అమాయకంగా కనిపించాడు. ఆ తర్వాత దర్శకుడిగా మారి అక్కినేని హీరో సుశాంత్ తో 'చిలసౌ' సినిమాను రూపొందించాడు. ఆ సినిమా డీసెంట్ హిట్ అందుకొని.. మంచి పేరుతో పాటు జాతీయ అవార్డు కూడా తీసుకొచ్చింది. అలాంటి డైరెక్టర్ కింగ్ నాగ్ లాంటి హీరోతో ఫ్రెంచ్ మూవీ రీమేక్ చేసేసరికి అందరూ ఓ మంచి మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా ఎక్స్పెక్ట్ చేశారు. కానీ రాహుల్ అంచనాలకు భిన్నంగా తెరకెక్కించిన ప్లాప్ ముట్టజెప్పాడు. ఇక మన్మథుడు దెబ్బ తర్వాత ఇంతవరకు అటు యాక్టర్ గా దర్శకుడుగా ఒక్క సినిమా కూడా చేయలేదు రాహుల్. అయితే రెండేళ్లు గడిచాక ఇప్పుడు మరో సినిమా లైన్ చేసినట్లు తెలుస్తుంది. అదికూడా టాలీవుడ్ బడా బ్యానర్స్ లో ఒకటైన గీతాఆర్ట్స్ బ్యానర్ లో రాహుల్ తదుపరి సినిమా లైన్ చేసాడు. కాకపోతే ఈసారి ప్రయోగాల జోలికి వెళ్లకుండా లవ్ స్టోరీ చేయబోతున్నట్లు సమాచారం. ఈ లాక్డౌన్ సమయంలో రాహుల్ చాలా స్క్రిప్టులు రెడీ చేసుకున్నాడట. అయితే ఇటీవలే గీతాఆర్ట్స్ ప్రొడ్యూసర్ లను కలిసి ఓ లవ్ స్టోరీ వినిపించడం జరిగిందట. రాహుల్ చెప్పిన లవ్ స్టోరీ నచ్చడంతో ప్రొడ్యూసర్స్ కూడా ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. నిజానికి రాహుల్ ఆ మధ్యలో ఓ వెబ్ సిరీస్ ప్లాన్ చేసాడని అలాగే సమంతతో ఓ లేడీ ఓరియెంటెడ్ మూవీ అనుకున్నట్లు వార్తలొచ్చాయి. కానీ అవన్నీ పక్కనపెట్టి ప్రస్తుతం లవ్ స్టోరీ పైనే దృష్టిపెట్టినట్లు టాక్. చూడాలి మరి ఈసారి హిట్ కొడతాడేమో!

# రీమేక్ మూవీ పట్ల స్టార్ హీరో స్పెషల్ కేర్..!



టాలీవుడ్ ఇండస్ట్రీలో వైవిధ్యమైన సినిమాలకు పేరున్న హీరో విక్టరీ వెంకటేష్.. ప్రస్తుతం మరో వైవిధ్యమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. ఆ సినిమానే నారప్ప. వెంకీ కెరీర్ లో నారప్ప 74వ సినిమా. తమిళంలో ధనుష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'అసురన్' సినిమాకి అధికారిక రీమేక్ గా నారప్ప రూపొందుతుంది. తెలుగులో ఈ సినిమాకు శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా లాక్డౌన్ కారణంగా నిలిచిపోయింది. ప్రస్తుతం సినిమాలు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అలాగే డబ్బింగ్ పనులు కూడా పూర్తి చేస్తున్నారట. ఇక ఈ సినిమాతో మళ్లీ తెలుగులో రీఎంట్రీ ఇవ్వబోతుంది హీరోయిన్ ప్రియమణి. ఇదివరకే విడుదలైన 'నారప్ప' పోస్టర్స్ – గ్లింప్స్ లో వెంకటేష్ ఉగ్రరూపం చూపించాడు. ఊర మాస్ గెటప్లో వెంకటేష్ పూర్తి వైవిధ్యంగా కనిపిస్తూ సర్ప్రైజ్ చేశాడనే చెప్పాలి. విక్టరీ వెంకటేష్.. ప్రస్తుతం మాములు స్పీడ్ లో లేడు. ఇదివరకటి కంటే ఇప్పుడు మూవీస్ పరంగా వేగం పెంచేసాడు. ఏడాదికి ఒక సినిమా మాత్రమే విడుదల వెంకటేష్ నుండి తెరమీదకు వచ్చేవి. కానీ ఈ ఏడాది ఏకంగా మూడు సినిమాలను విడుదలకు వరుసలో పెట్టేసాడు. అయితే ప్రస్తుతం నారప్పకు సంబంధించిన వెంకీ చాలా కెరీర్ తీసుకుంటున్నాడట. అయితే ఈ సినిమా అనంతపురం నేపథ్యంలో తెరకెక్కించారు. అందుకే అక్కడి భాషా యాస అన్ని పక్కాగా ఉండేలా చూసుకుంటున్నాడట వెంకటేష్. అలాగే ప్రత్యేకంగా నారప్ప సీమ యాస కోసం ఓ శిక్షకుడిని కూడా పెట్టుకున్నట్లు తెలుస్తుంది. మరి ఇటీవలే అసురన్ సినిమాకు గాను బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డు అందుకున్నాడు యాక్టర్ ధనుష్. మరి ఇప్పుడు నారప్పగా వెంకీ తన మార్క్ చూపిస్తాడా లేదా చూడాలి. ఈ సినిమాను సురేష్ బాబు – కలైపులి ఎస్ థాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇదే కాకుండా వెంకీ ప్రస్తుతం ఎఫ్3 సినిమాతో పాటు దృశ్యం సీక్వెల్ రీమేక్ లో కూడా నటిస్తున్నాడు.

# అమ్మడు.. మార్కెట్ పరంగా సినిమాకి బాగా ప్లస్ అయింది..!

దర్శకధీరుడు రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న "ఆర్.ఆర్.ఆర్" చిత్రంతో బాలీవుడ్ బ్యూటీ ఆలియా భట్ దక్షిణాదిలో అడుగుపెడుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో రామ్ చరణ్ కు జోడీగా 'సీత' పాత్రలో ఆమె కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన అలియా ఫస్ట్ లుక్ విశేష స్పందన తెచ్చుకుంది. ఈ సినిమా కోసం ముద్దుగుమ్మ బాగా కష్టపడుతున్నట్లు తెలుస్తోంది. తన పాత్రకు తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకోడానికి తెలుగు కూడా నేర్చుకుంది. ఇక ఈ చిత్రం కోసం ఆలియా భారీగానే పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి దర్శకత్వంలో చిన్న పాత్రలో అయినా నటించాలని ఆశపడిన అలియా.. 'ఆర్.ఆర్.ఆర్' చిత్రం కోసం తన రెమ్యూనరేషన్ ను కాస్త తగ్గించుకుందట. రోజుకు రూ.50 లక్షలు తీసుకునేలా అగ్రిమెంట్ చేసుకుందని ప్రచారంలో ఉంది. ఆమె పాత్రకు సంబంధించిన షూటింగ్ రెండు వారల్లోపు పూర్తి చేయాలని జక్కన్న ప్లాన్ చేసుకున్నారట. దీనిని బట్టి ఆమె పారితోషకం సుమారు రూ.6 కోట్ల వరకు ఉన్నట్లు అర్థం అవుతోంది. దీనికి హోటల్ ఖర్చులు – వ్యక్తిగత సిబ్బంది ఖర్చులు కూడా అదనంగా ఉన్నాయి. అలియా రెమ్యూనరేషన్ మేకర్స్ కు భారమే అయినా.. ఆమె స్టార్ వాల్యూ హిందీ మార్కెట్ కు ప్లస్ అయింది. 'ఆర్.ఆర్.ఆర్' మూవీ హిందీ ప్రీ రిలీజ్ బిజినెస్ ఆశించిన స్థాయి కంటే ఎక్కువ జరగడానికి బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగన్ తో పాటుగా అలియా కూడా కారణమైంది. ఇకపోతే ఈ చిత్రంలో ఆమె తన పెర్ఫార్మన్స్ తో మెస్మరైజ్ చేస్తుందని చిత్ర బృందం ఇప్పటికే హింట్ ఇచ్చింది. ఇటీవల రాజమౌళి తండ్రి రచయిత విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. అలియా భట్ ఓ సర్ప్రైజ్ ప్యాకేజ్ అని.. ఆమె తెరపై కనిపించే సమయం తక్కువే అయినా ప్రతి సీన్ లోనూ ఆమే కనిపిస్తుందని చెప్పుకొచ్చారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంతో అలియా టాలీవుడ్ లో పాగా వేస్తుందేమో చూడాలి.




స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.

2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.

3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.

4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.

5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.

6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.

7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.

8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.

9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.

10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.

11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.

12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.

14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.

15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com